ప్రజాశక్తి

శనివారం 5 అక్టోబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

మెగా డిఎస్‌సిపైనే ఆశలు

◆ విశాఖ జిల్లాలో భారీ స్థాయిలో 60574 దరఖాస్తులు ◆ 21 వరకూ టెట్ పరీక్షలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మెగా డిఎస్‌సిపైనే నిరుద్యోగుల ఆశలన్నీ ఉన్నాయి. టీచర్ పోస్టు కొట్టాలన్న కసి అందరిలో కనిపిస్తోంది. కొన్నేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేకపోవడంతో నిరుద్యోగ సైన్యం భారీగా పెరిగిపోయిందని విశాఖ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయ అధికారులు చెబుతున్నారు. ఏటా 4 వేల మంది వివిధ విద్యా సంస్థల నుంచి అన్ని అర్హతలు కలిగిన వాళ్లు బయటకొస్తున్నారని వెల్లడిస్తున్నారు. గడిచిన పదేళ్లలో 16,300 పోస్టులతో ప్రకటించిన మెగా డిఎస్‌సినే పెద్ద నోటిఫికేషన్ అని చెప్పొచ్చు. ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు నోచుకోని వారు వేల సంఖ్యలో జిల్లాలో ఉండడంతో వారంతా ఇప్పుడు పకడ్బందీ ప్రణాళికలతో సిద్ధమవుతున్నారు.

విశాఖలో టెట్‌కు హాజరైన అభ్యర్థులు

తీవ్ర పోటీ

ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకుగానూ కూటమి ప్రభుత్వం జారీచేసిన డిఎస్‌సికి అర్హత సాధించే టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్)కు నిరుద్యోగుల నుంచి ఇబ్బడి ముబ్బడిగా దరఖాస్తులు వచ్చాయి. విశాఖ జిల్లాలో 60,574 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు కేటగిరీలకు పోటీ పడేందుకు సిద్ధమయ్యారు. వాస్తవానికి రాష్ట్ర వ్యాప్తంగా పోస్టులే 16,300 ఉండగా విశాఖ జిల్లాలోనే ఈ స్థాయిలో పోటీ ఉండటాన్ని బట్టి పరిస్థితిని అర్థం చేసుకోవొచ్చు. ఈ నెల 3 నుంచి 21వ తేదీ వరకూ వీరికి టెట్ నిర్వహణ ప్రక్రియ కొనసాగనుంది. విశాఖ జిల్లాకు పైన తెలిపిన 16,300 పోస్టుల్లో 1500 పోస్టుల మేరకు ఉండొచ్చని విద్యావేత్తలు అంచనా వేస్తున్నారు. గత జగన్ హయాంలో ఈ ఏడాది ఫిబ్రవరి 27 నుంచి మార్చి 9 వరకూ టెట్ నిర్వహించారు. మార్చి 30న డిఎస్‌సి ప్రారంభం కావాల్సి ఉన్నా జరగలేదు. 6100 పోస్టులకే డిఎస్‌సి అని ప్రకటన చేసినా ఎన్నికల కోడ్‌తో పక్కదారిపట్టింది. కోడ్ ముగిసే వరకూ డిఎస్‌సి నిర్వహణ, టెట్ ఫలితాల విడుదల వాయిదా వేయాలని కోర్టు ఆదేశించడంతో ఆగిపోయింది. తాజాగా కూటమి ప్రభుత్వం మెగా డిఎస్‌సి ప్రణాళికతో వేల పోస్టులకు తెర తీసింది. గత ప్రభుత్వం నిర్వహించిన టెట్ ఫలితాలు జూన్‌లో కూటమి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అప్పటికే టెట్‌కు దరఖాస్తు చేసుకోని వారు లేదా ఆ ఫిబ్రవరి పరీక్షలో అర్హత మిగతా 2లో..

విశాఖ నగరంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు

ఉచిత ఇసుక అమలుకు సిపిఎం ధర్నాలు

నర్సీపట్నంలో ధర్నా చేపట్టిన సిపిఎం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు

పలుచోట్ల ర్యాలీలు, మానవహారాలు వార్తలు 8లో..

సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి ?

▸ వార్త 2లో..

పలు అభివృద్ధి పనులకు ఆమోదం

▸ వార్త 2లో..

రూ.63,266 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక

◆ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రూ.7108 కోట్లు కేటాయింపు

◆ విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, పారిశ్రామిక రంగ ఔత్సాహికులు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూ.63,266.10 కోట్లతో రూపొందించిన జిల్లా వార్షిక రుణ ప్రణాళికను శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో వివిధ రంగాల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ విడుదల చేశారు. అందులో ప్రాధాన్యతా రంగాలకు రూ.23,090 కోట్లు, ఇతర రంగాలకు రూ.40,176.59 కోట్లు కేటాయించారు. వ్యవసాయ రంగానికి రూ.7,108 కోట్లతో పెద్దపీట వేశారు. విద్యాపరమైన అవసరాలకు రూ.294 కోట్లు, గృహ నిర్మాణ అవసరాలకు రూ.1,355 కోట్లు కేటాయించారు. జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాలు, ఎంఎస్‌ఎంఇ, విద్యా రుణాలు, గృహ రుణాలు, స్వయం సహాయక సంఘాలు మొదలైన వాటికి అధిక ప్రాధాన్యత కల్పించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాలకు ఫైనాన్సింగ్‌తో పాటు జిల్లా స్థూల విలువ జోడింపు (జివిఎ)లో రెండంకెల వృద్ధిని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఈ ప్రణాళిక దోహదపడుతుందన్నారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పని చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో భాగంగా వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు మార్గదర్శకాలు జారీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను ప్రోత్సహించేలా, రైతులకు అండగా నిలిచేలా రుణ మంజూరు ప్రక్రియ ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంస్థలు, సాధారణ పౌరుల నుంచి రుణాల నిమిత్తం వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత కాలంలో సాయం అందించాలని చెప్పారు. ఎంఎస్‌ఎంఇ, విద్య, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ రుణాలు విడుదల చేయాలని మిగతా 2లో..

వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

మొదటి పేజీ తరువాయి..

మెగా డిఎస్‌సిపైనే ఆశలు

సాధించలేని వారు కూడా అధికంగా ఉండడంతో కూటమి ప్రభుత్వం మరలా టెట్ నిర్వహణకు సిద్ధమై నోటిఫికేషన్ ఇచ్చింది. దీంతో తాజాగా వేల సంఖ్యలో దరఖాస్తు చేసుకోవడంతో 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చి పడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగానే 2024 ఫిబ్రవరిలో 2.60 లక్షల దరఖాస్తులు రాగా ఈ కొద్దినెలల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన నోటిఫికేషన్‌తో 4.30 లక్షల మంది పెరిగిపోయారు. అంటే 60 శాతం దరఖాస్తులు పెరిగాయి. ఈ ప్రభుత్వమైనా మెగా డిఎస్‌సిని సక్రమంగా నిర్వహించాలన్న డిమాండ్ ఉద్యోగార్థుల నుంచి వినిపిస్తోంది.

విశాఖ జిల్లాలో అత్యధికంగా ఈ మూడు సెంటర్లలోనే..

విశాఖ జిల్లాలో 8 సెంటర్లలో టెట్ పరీక్ష నిర్వహణ జరుగుతోంది. చిన ముషిడివాడ సెంటర్‌కు అత్యధికంగా 22559 మంది, ఎన్‌ఎస్‌టిఎల్ బుచ్చిరాజుపాలెం సెంటర్‌కు 11,091 మంది, కృషి ఐకాన్ హాస్పిటల్ రోడ్డు షీలానగర్ సెంటర్‌లో 9828 మంది అభ్యర్థులు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌కు హాజరవుతున్నారు.

రెండో రోజు 89.74 శాతం మంది హాజరు

విశాఖ కలెక్టరేట్ : ఉపాధ్యాయ అర్హత 'టెట్' పరీక్షను రెండో రోజైన శుక్రవారం నగరంలోని మూడు కేంద్రాలలో నిర్వహించామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. 89.74 శాతం మంది హాజరైనట్లు వెల్లడించారు.

రూ.63,266 కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక

సూచించారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, వాటికి బ్యాంకుల నుంచి అందుతున్న రుణ సాయం గురించి ఆరా తీశారు. రుణ ప్రక్రియలో సరళతర విధానాలు అమలు చేయాలని హితవు పలికారు. సమావేశంలో ఎల్‌డిఎం ఎం.శ్రీనివాసు, రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి పి.పూర్ణిమ, నాబార్డు డిడిఎం జిఆర్.సమంత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, డిఆర్‌డిఎ పిడీ లక్ష్మీకాంత్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

జివిఎంసి అధికారులు బాధ్యతల స్వీకరణ

- చీఫ్ ఇంజినీర్‌గా శివ ప్రసాద్ రాజు, చీఫ్ సిటీ ప్లానర్‌గా ప్రభాకర్‌రావు

బాధ్యతలు స్వీకరిస్తున్న శివప్రసాద్ రాజు, ప్రభాకర్‌రావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి చీఫ్ ఇంజినీర్‌గా పి.శివ ప్రసాద్ రాజు శుక్రవారం ఉదయం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ హరి వెంకట కుమారిని, జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఇటీవల ఆరుగురికి సిఇలుగా ఉద్యోగోన్నతి కల్పించిన ప్రభుత్వం వివిధ చోట్ల పోస్టింగులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జివిఎంసి చీఫ్ ఇంజినీర్‌గా పి.శివ ప్రసాద్ రాజును నియమించారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు జివిఎంసి ఇంజినీర్లు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివిఎంసి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, విశాఖ నగర అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకమైనదని అన్నారు.

అలాగే జివిఎంసి చీఫ్ సిటీ ప్లానర్‌గా ఎ.ప్రభాకర్‌రావు శుక్రవారం ఉదయం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గత నెల 21న పట్టణ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సిఆర్‌డిఎలో పనిచేస్తున్న ప్రభాకర్‌ను జివిఎంసి సిసిపిగా నియమించారు. ఈ క్రమంలోనే ఆయన బాధ్యతలు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. తొలుత ప్రభాకర్ రావు జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్‌ను శుక్రవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో బదిలీలు నేపథ్యంలో కొత్త వారి జాయినింగ్, జోన్ల కేటాయింపులతో పాటు వార్డుల్లో విధులు నిర్వహణ, సిబ్బందికి బాధ్యతలు అప్పగింతపై ఇరువురు చర్చించారు. ప్రభాకర్ రావును టౌన్ ప్లానింగ్ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు సారథ్యంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కిషోర్ కుమార్, అమ్మాజీ, వియంఆర్‌డిఎలోనూ, ఆర్‌డి ఆఫీస్‌లోనూ పనిచేస్తున్న ప్లానింగ్ అధికారులంతా వచ్చి అభినందించారు.

సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయి ?

కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలను ఎందుకు అమలు చేయలేదని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతా మోహన్ ప్రశ్నించారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీని అమలు చేస్తామని ప్రకటన చేశారని, ఆ గడువు దాటి రెండు నెలలు సమీపిస్తున్నా ఉచిత బస్సు అమలు కాలేదని మండిపడ్డారు. ఇప్పటివరకు చంద్రబాబు నాయుడు ఒక్క సిక్స్ కూడా కొట్టలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ, కర్ణాటక మాదిరిగా పథకాలు అమలు చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చాక కూడా అమరావతి, పోలవరం జపం చేస్తున్నారని, రాజధాని త్వరగా నిర్మించాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇంతవరకు రూ.30 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. ఈ ప్రాజెక్టు అధికార పార్టీలోని నాయకులకు, కాంట్రాక్టర్లకు వరంగా మారిందని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు మాదిరిగా పోలవరం ప్రాజెక్టుపై కూడా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. దాన్ని సిఎం చంద్రబాబు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్ర ఎన్నికలలో బిజెపి చిత్తుగా ఓటమి చెందుతుందని జోస్యం చెప్పారు. ఆ తరువాత కూలిపోతుందన్నారు. దేశంలో నిరుద్యోగం, ఆకలి, పస్తులు బాగా పెరుగుతున్నాయని, ఆ సమస్యలను పట్టించుకోకుండా తిరుపతి లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం దారుణమన్నారు. తాను అక్కడ పరిశీలించిన నెయ్యి నూనె మాదిరిగా ఉందని, అంతమాత్రాన జంతువుల కొవ్వు కలిసినట్టు కాదని తెలిపారు. అక్కడి సిబ్బంది అంతా బ్రాహ్మణులేనని, జంతువుల కొవ్వు కలిస్తే వారు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. స్వచ్ఛమైన నెయ్యి ధర కిలో రూ.700కు పైగా ఉంటే రూ.320కే ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తిరుపతిలో చేసిన ప్రకటన తనను బాధించిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఎంతగానో పెరుగుతోందని, సరైన నాయకత్వమే కరువైందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు గాది సూర్యారావు పాల్గొన్నారు.

జివిఎంసి స్థాయీ సంఘంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసిలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయీ సంఘం ఆమోదం తెలిపిందని స్థాయీ సంఘం ఛైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి వెల్లడించారు. శుక్రవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని స్థాయీ సంఘం సమావేశ మందిరంలో స్థాయీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థాయీ సంఘం సమావేశంలో 124 అంశాలతో పాటు 19 టేబుల్ అజెండా అంశాలతో కలిపి మొత్తం 143 అంశాలను పొందు పరిచారని, వాటిని స్థాయీ సంఘం సభ్యులు చర్చించిన పిదప 12 అంశాలను వాయిదా వేశామన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: VENKATAGIRI
C.C. No. 72 OF 2024

Mayandigari Prakash ... **Complainant**
VS
Nadella Srinivasa Rao ... **Accused**

SUMMONS TO ACCUSED BY WAY OF SUBSTITUTE SERVICE

Nadella Srinivasa Rao, S/o. Stalin, Christian, aged about 50 Years, Business, D.No.:1-33/134, Vinayaka Nagar, VUDA Colony, Near Venkateswara Temple, Gajuwaka, Visakhapatnam.

Whereas the Complainant has instituted a case against you, you are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the case or who shall be accompanied by some other person able to answer all such questions on the date 07 -11 -2024 at 10:30 am., in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Take summons that in default of your appearance on the day above mentioned, the case will be heard and determined in your absence.

Hearing date: 07 - 11 -2024

V.CHENCHU KRISHNAIAH,
ADVOCATE, VENKATAGIRI,
CONTACT NO:9985398129.

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM 13TH ADDITIONA DISTRICT AND SESSIONS JUDGE AT GAJUWAKA
M.O.P.No. 1043 OF 2021

Between:
Gavara Sasikala ... Petitioner
And:
1. Thokada Srinuvasu.
2. Ola Fleet Technologies Private Ltd.,
3. Universal Sompo General Insurance Company Limited.
... Respondents

SUMMONS TO:
RESPONDENT NO.2:
2. Ola Fleet Technologies Private Ltd., Plot no.104, 2nd Floor, Near B.V.B. School, Sri Towers, Narasimha Nagar, Raithu Bazaar, Akkayapalem, Visakhapatnam.

Please take notice that the above named petitioner has instituted the above said petition against you and 2 others for a sum of Rs.2,92,500/- (Rupees two lakhs only) towards compensation for the injuries of the petitioner and for such other reliefs and the same is posted to **29-10-2024**. The above said Honourable Court ordered you to appear personally or through an advocate before the Honourable Court on **29-10-2024 at 10-30 A.M.**,and failing which the matter will be heard and determined in your absence as per law.

(By Order of the Honourable Court)
SRI B.MURALI KRISHNA RAJU, SMT. K. SATYA VANI SRI B. DEVA KIRAN RAJU,
Advocates, Gajuwaka
Mobile No: 9393260078

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM
M.O.P.128/2023

Between:
Mulaparthi Bhramaramba ...Petitioner
And:
Golagani Suri Bangarayya & others ...Respondents

NOTICE

To,
R-1: Golagani Suri Bangarayya, S/o. Suryanarayana, Hindu, aged 30 years, Driver of the Crime Vehicle, R/at D.No.50-72-4/61, Golla Street, Seethammapeta, Visakhapatnam.

Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to **14-10-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **14-10-2024 at 10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
S.V.R. MANI & V. SUNEELA
Advocates, Visakhapatnam.
Cell: 9391852366.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GAJUWAKA
E.A.No. 72 OF 2024 IN E.P.No.228 OF 2018 IN O.S.NO.42 OF 2012

Between:
Aithamsetti Ramana Bangarunaidu. ... Petitioner/D.Hr.
And:
Sri Bogavilli Venkata Naga Siva Syam Sundar and another ... Respondents/J.Drs..

NOTICE TO THE RESPONDENT/ J.DR NO.1: Bogavilli Venkata Naga Siva Syam Sundar, S/o. Satyanarayana, D.No.24-31-17, MIG-225, 1st Floor, Vinayaka Nagar, Pedagantyada Village, Visakhapatnam District.

NOTICE TO THE RESPONDENT/ J.DR NO.2: Tankala Supriya, W/o. Murali Krishna, D.No.27-8-309/1, Sneha Sowdha Nilayam, Near Vadlapudi Railway Gate, Srinagar, Visakhapatnam District.

Whereas the petitioner/D.Hr has filed the above E.P.228 of 2018 against no.1 and no.2 of you to execute a registered sale deed in respect of the suit schedule property and the D.Hr may come forward for execution of the registered sale deed if no.1 and no.2 of you i.e., J.Drs nos.1 and 2 failed to come for execution of the same and perform their contract. The above said E.P.228 of 2018 was dismissed for default on22-02-2024. Then the petitioner/D.Hr filed E.A.NO.72 OF 2024 IN E.P.NO.228 OF 2018 to set aside the dismissal for default order dated 22-02-2024 andto restore the E.P.NO.228 OF 2018. The matter is posed to 14-10-2024 for appearance of no.1 and no.2 of you.

Therefore take notice in the above said petition and no.1 and no.2 of you are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the petition on **14-10-2024 at about 10-30 a.m.**, failing which the petition will be heard in the absence of no.1 and no.2 of you and decide the matter in the absence no.1 and no.2 of you.

SRI B.MURALI KRISHNA RAJU, SMT. K. SATYA VANI SRI B. DEVA KIRAN RAJU,
Advocates, Gajuwaka
Mobile No: 9393260078

IN THE HONOURABLE COURT OF THE 13TH ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT GAJUWAKA
O.S.NO.39 OF 2022

Between:
Sri Kadiam Giri ... Plaintiff
And:
Sri Mantena Rayapa Raju and 16 others.

NOTICE TO DEFENDANTS 1 TO 4, 7, 8 AND 12:

DEFENDANT NO.1: Sri Mantena Rayapa Raju, S/o.Subbaraju, Flat No.2408, Srila Towers, Near JNTUC, Hydernagar, Hyderabad-72.
DEFENDANT NO.2: Sri Indukuri Narasimharaju, S/o. Ramabadra Raju, Q.No.121/F, Ukkunagaram, Visakhapatnam-32.
DEFENDANT NO.3: Sri Mandela Rama Rao, S/o.Gantalaraidu, Q.No.B-1, PWD Quarters, Rajendranagar, Seethammapeta Visakhapatnam-16.
DEFENDANT NO.4: Sri Alluri Ramakrishna Veera Prasada Varma Raju S/o. Satyanarayana Raju, Q.No.321/B, Sector-II, Ukkunagaram, Visakhapatnam-32.
DEFENDANT NO.7: Sri Mamidi Ramana Rao, S/o. Late Mamidi Appanna, Aganampudi Village, Gajuwaka Mandalam, Visakhapatnam.
DEFENDANT NO.8: Sri Mamidi Sankara Rao, S/o. Late Mamidi Appanna, Aganampudi Village, Gajuwaka Mandalam, Visakhapatnam.
DEFENDANT NO.12: Sri Vijaya Lakshmi Co-operative House Building Society, Aganampudi, Gajuwaka, Visakhapatnam.

Whereas the plaintiff have instituted the above suit against you i.e., defendant nos. 1 to 4, 7, 8, 12 and other defendants for declaration of their right and title and for possession and permanent injunction in over the item nos.1 to 3 of the plaint schedule properties and for costs of the suit. The plaintiff also filed I.A.NO.1332 OF 2022, I.A.NO.1333 OF 2022, I.A.NO.1334 OF 2022 IN O.S.NO.39 OF 2022 for granting of interim injunctions from ever interfering with peaceful possession and enjoyment and also not to alienate item nos.1 to 3 of the plaint schedule properties and to appoint an advocate/commissioner to observe the physical features of the item nos.1 to 3 of the plaint schedule properties respectively. The matter is posted to 21-10-2024 for your appearance.

Therefore take notice in the above said suit and 3 petitions and you i.e., defendant nos.1 to 4, 7, 8 and 12 are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above said suit and 3 petitions on 21-10-2024 at about 10-30 a.m., failing which the suit and 3 petitions will be heard in your i.e., defendant nos.1 to 4, 7, 8 and 12 absence and decide the matter in your (defendant nos. 1 to 4, 7, 8 and 12) absence.

S.SATHEESH
Advocates, Gajuwaka
Mobile No: 8919812637

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
విశాఖపట్నం బ్రాంచి ఆఫీసులు -
NAD కొత్తరోడ్, Opp.భాష్యం స్కూల్ రోడ్డు, గోపాలపట్నం.
-లలిత ప్లాజా, ఫస్ట్‌ఫ్లోర్, బోయ్‌లండన్ షాప్ వెనుక, ద్వారకానగర్.
- బిసి కాలనీ, బాలాజీనగర్, దుర్గమ్మ గుడిదగ్గర, అరిలోవ.
- హెరిటేజ్ సూపర్‌మార్కెట్ ఎదురు, అనకాపల్లి రోడ్డు, నర్సీపట్నం
-1st ఫ్లోర్, సీతారామనగర్, బిసి రోడ్, న్యూగాజువాక.

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-10-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 1567.76 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#48-8-23/1, Lalitha Plaza, 1st Floor, Near Boy London Shop, DwarakaNagar, Visakhapatnam, PIN–530018, CONTACT PERSON, AREA MANAGER, NAGESH-89192-39576

వేలం ప్రకటన
మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 125/2016 in O.S.No. 262/2014

బిట్వీన్:
లాలం బైరాగి . . . Decree Holder
అండ్:
చింతంరెడ్డి రామకృష్ణ ...Judgment Debtor

పైనెంబరు అమలులో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం Judgment Debtor తాలుకు ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తుల పైని, పై కోర్టులో దాఖలు కాబడిన వేలం ఇస్తిహారుకులోబడి **తే:19-10-2024దీని ఉదయం 10-30 గంటల** లగాయతు వేలం వేయబడును. కావున వేలంలో పాల్గొనదలసిన వారు పై కోర్టుకు పైన తెలిపిన **తే:19-10-2024ది** నాడు సమయానికి హాజరయి వేలం పాటలో పాల్గొనవలసినదిగా ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

Futher Hearing Date : 26-10-2024

SCHEDULE

Anakapalli District, Kotauratla Sub District, Kotauratla Mandal, Tangedu Revenue village:

ITEM No.1: Zeroyaty Dry Land in an extent of Ac.0.22 cents in S.No.134-2 bounded by:
East : Dry Land of Pyla Sreeramamurthy.
South: Dry Land of Pyla Sreeramamurthy.
West: Dry Land of G. Nookalamma.
North: Dry Land of Surla Chittemma.
Dhr Value : Rs.99,000-00.
Ameena Value : Rs.2,20,000=00.
Jdr Value : Rs. Not Given.

ITEM No.2: Zeroyaty Dry Land in an extent of Ac.1.25 cents in S.No.112-2 bounded by:
East : Gedda.
South: Gedda.
West: Dry Land of A. Janakiramaraju.
North: Dry Land of Datla Varma.
Dhr Value : Rs.5,89,500-00.
Ameena Value : Rs.9,17,000-00.
Jdr Value : Rs. Not Given.

ITEM No.3: Zeroyaty Dry Land in an extent of Ac.0.23 cents in S.No.135-3 bounded by:
East : Dry Land of G. Nookalamma.
South: Gedda.
West: Dry Land of Puskala Konda.
North: Dry Land of Tangedu village.
Dhr Value : Rs.1,03,500-00.
Ameena Value : Rs.2,30,000-00.
Jdr Value : Rs. Not Given.

ITEM No.4: Zeroyaty Dry Land in an extent of Ac.0.45 cents in S.No.119-1 bounded by:
East : Dry Land of Madaka Nookalu.
South: Dry Land of Pyla Sreeramamurthy etc.,
West: Gedda.
North: Gedda.
Dhr Value : Rs.2,02,500-00.
Ameena Value : Rs.1,35,000-00.
Jdr Value : Rs. Not Given.

ITEM No.5: Zeroyaty Dry Land in an extent of Ac.1.02 cents in S.No.12/3 bounded by:
East : Gedda.
South: Dry Land of Katchella Jogibabu etc.
West: Dry Land of Surla Tatalu etc.,
North: Grama Kantam.
Dhr Value : Rs.4,59,000-00.
Ameena Value : Rs.6,12,000-00.
Jdr Value : Rs. Not Given.

The properties situated within the above boundaries with all kinds of easementary rights etc.

(As per Court Order)
KOSURU APPALA NAIDU
Advocate,Narsipatnam,
Narsipatnam Anakapalli Dist
Date.04 10.2024. Cell : 9440412788

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి -తగరపువలస : ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా వ్యాపారాలు చేయవద్దని కోరుతూ ట్రాఫిక్ పోలీసులు, జివిఎంసి ఒకటో జోన్ యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యాన శుక్రవారం తగరపువలస జంక్షన్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జెడిసి పిల్లి ప్రేమ ప్రసన్నవాణి, పట్టణ ప్రణాళిక విభాగం ఎసిపి శ్రీనివాసరావు, ట్రాఫిక్ ఎస్‌ఐ చిరంజీవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

వికలాంగునికి ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడోవార్డు బోయివీధికి చెందిన వికలాంగుడు బి ఆనంద్‌కు కనకల లక్ష్మి ఆర్థికసాయంతో సమకూర్చిన ట్రైసైకిల్‌ను టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు శుక్రవారం ట్రై సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చరకల రమణ, కె నాగరాజు, కొక్కిరి అప్పన్న, ఎస్ జోగారావు, గండి బోయిన పోలిరాజు పాల్గొన్నారు

పలువురు ఉద్యోగులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -పద్మనాభం : మండల కేంద్రంలో పలువురు అధికారులు శుక్రవారం కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్‌గా కె.ఆనందరావు, ఎపిఎంగా సాయిరమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇఇగా బి.హరీష్, పంచాయతీరాజ్ ఎఇఇగా పట్నాయక్, ఇఒపిఆర్‌డిగా మీనాకుమారి విధుల్లో చేశారు. వీరికి ఆయాశాఖల అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు.

అనంతరం ఇఒపిఆర్‌డి మీనాకుమారి, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పాఠశాల భవనాన్ని పునర్నిర్మించాలి

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని పద్మనాభం పంచాయతీ ఇసుకలపాలెంలో 34ఏళ్ల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరుకున్న పాత పాఠశాల భవనం స్థానే కొత్త భవనాన్ని పునర్నిర్మించాలని పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.

హేమలతారెడ్డికి ఘనసత్కారం

మిసెస్ ఇండియాను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ప్రజాశక్తి -సీతమ్మధార : విశాఖ దక్షిణ నియోజకవర్గానికి చెందిన హేమలతారెడ్డి మలేషియాలో జరిగిన గ్లామన్ మిసెస్ ఇండియా కీర్తికిరీటాన్ని దక్కించుకోవడం ఆనందంగా ఉందని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ అన్నారు. శనివారం పౌరగ్రంథాలయంలో హేమలతారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ లోకల్ టీవీ, జెమినీ టీవీ యాంకర్‌గా ఎన్నో షోలలో మెరిసిన హేమలతారెడ్డి, హ్యాపీడేస్ టీవీ సీరియల్‌లో లీడ్ రోల్ చేసి, అనంతరం జగపతిబాబు హీరోగా నటించిన ప్రవరాఖ్యుడు సినిమాలో హీరోయిన్‌గా, నిన్నే చూస్తూ సినిమాకు నిర్మాతగా వ్యవహరించారు. మిసెస్ ఇండియా పోటీల్లో విశాఖ నుంచి ప్రాతినిధ్యం వహించి, విజేతగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. పైడాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, హేమలతా రెడ్డి అందరికీ స్ఫూర్తి అని, మరెన్నో టైటిల్స్ గెలుపొంది, విశాఖ పేరు నిలపాలని అభినందించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖ యువతిగా హేమలతారెడ్డి సాధించిన విజయం అపూర్వమని, ఆమె మరింత ఉన్నతస్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. సన్మానగ్రహీత హేమలత రెడ్డి మాట్లాడుతూ విశాఖ తనకు పుట్టినిల్లు అన్నారు. త్వరలో పారిస్ ఫ్యాషన్ వీక్‌కు వెళ్తున్నానన్నారు. కందుల నాగరాజుతోపాటు విశాఖకు చెందిన అభిమానులు పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాతో సత్కరించగా, వీరూ మామ మెమెంటో అందజేశారు.

గ్రీన్‌బెల్ట్‌ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి

జివిఎంసి కమిషనర్ డాక్టర్ సంపత్‌కుమార్ : 52వ వార్డులో డిప్యూటీ మేయర్ శ్రీధర్‌తో కలిసి పర్యటన

అధికారులకు సూచనలు చేస్తున్న జివిఎంసి కమిషనర్

ప్రజాశక్తి- వేపగుంట : నగరంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న గ్రీన్ బెల్ట్‌లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం 52 వార్డు మర్రిపాలెం గ్రీన్ బెల్ట్, ఆర్అండ్‌బి, శివ శివాని స్కూల్ ఏరియా, కరాస, ఎన్ఎడి జంక్షన్ తదితర ప్రాంతాలలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఇతర అధికారులతో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా వార్డులో మర్రిపాలెం ఉడా లేఅవుట్ లలితా డిలైట్ గ్రీన్‌బెల్ట్ , మ్యారియట్ హోటల్ ఎదురుగా మహిళా వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేయాలని కమిషనర్ దృష్టికి డిప్యూటీ మేయర్ శ్రీధర్ పలు సమస్యలను విన్నవించి, వినతిపత్రం అందించారు. మర్రిపాలెం గ్రీన్‌బెల్ట్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నివాసితులు విన్నపం మేరకు వాకింగ్ ట్రాక్, బుద్ధ విగ్రహం ఏర్పాటు, విద్యుత్తు వెలుగులు, ఆర్అండ్‌బి, శివ శివాని స్కూల్ ప్రాంతంలో కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి, కరాసలో ఉన్న హిందూ, ముస్లిం క్రిస్టియన్ శ్మశాన వాటికలను అభివృద్ధికి అంచనాలను తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.. సంజీవయ్యనగర్, అవర్ల అపార్ట్‌మెంట్ గ్రీన్ బెల్ట్‌లో కళావేదిక అభివృద్ధి, శాంతినగర్ పార్క్, పాత కరాస పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. హైవేలో వ్యర్థాలతో నిండిన డ్రైనేజీలను పరిశీలించి, మురుగునీరు సాఫీగా పోయే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రీన్ బెల్ట్‌లలో, రోడ్ల మీడియన్లలో మొక్కలను ఆకర్షణీయంగా, నిత్యం పచ్చదనంతో ఉండేలా తీర్చిదిద్దాలని డిడి హెచ్ ఎం.దామోదరరావును కమిషనర్ ఆదేశించారు. ఎన్ఎడి జంక్షన్ సమీపంలో పారిశుధ్య పనులను పరిశీలించి, నిత్యం పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్‌ను ఆదేశించారు.పర్యటనలో జివిఎంసి ఎస్ఇ సంపత్ కుమార్, ఇఇలు మత్స్యరాజు, తారా ప్రసన్న, ఎఇఇ ఉషారాణి, హార్టీకల్చర్ ఎఇఇ అర్చన, వర్క్‌ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, పారిశుధ్య విభాగం అధికారి మూర్తి, సచివాలయ ఉద్యోగి అనూప్ పాల్గొన్నారు.

మద్యం దుకాణాల కేటాయింపులో పారదర్శకత పాటించాలి

మాట్లాడుతున్న యాత సంఘం అధ్యక్షుడు నూకరాజు

ప్రజాశక్తి-సీతమ్మధార : యాతలకు మద్యం దుకాణాల కేటాయింపులో పారదర్శకత పాటించాలని ఉత్తరాంధ్ర యాత సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షుడు పిల్లి నూకరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం విశాఖపట్నంలో తన స్వగృహంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ యాతలకు 10 శాతం షాపులు కేటాయించిన కూటమి ప్రభుత్వం నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపారు. అయితే షాపులను ఎవరికి కేటాయిస్తారో స్పష్టత లేదన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన యాతలకు జనాభా దామాషా ప్రకారం షాపులు కేటాయించి, దరఖాస్తు విషయంలోనూ ఫీజుల విషయంలోనూ వెసులుబాటు కల్పించాలని కోరారు. యాత కులస్తులు ఐటీ రిటర్న్ చెల్లించలేరని,. షాపులు పొందిన వ్యక్తులకు సంక్షేమ పథకాలు రద్దు కాకుండా చూడాలని, బినామీలకు దుకాణాలను ఇవ్వరాదన్నారు. వారికి అందించే సంక్షేమ పథకాల్లో ఎటువంటి అవరోధాలు లేకుండా చూడాలని కోరారు.కార్యక్రమంలో సంఘ నాయకులు గొర్లె కన్నారావు, కొలుసు అచ్చిబాబు, సంపంగి మంగరాజు, దమ్ము రమణ, ఒసుం దేవుడు, నెల్లి దేముడు, నెల్లి సోమేష్, నకర బోయిన అప్పలనాయుడు, సిమ్మా గోవిందు, పాలికల చలం, రెడ్డి అశోక్‌కుమార్, కొలుసు సత్యారావు, పిల్లి నూకరాజు (కంచరపాలెం), రంగాల రాజు పాల్గొన్నారు.

అర్హులందరికీ సహకార రుణాలు లక్ష్యం

ప్రజాశక్తి-పద్మనాభం : వచ్చే మార్చి నెలాఖరు నాటికి మూడు మండలాల పరిధిలోని పద్మనాభం, రెడ్డిపల్లి, పాండ్రంగి, మజ్జివలస, బిహెచ్.పురం, గంగవరం ఆరు పిఎసిఎస్‌ల ద్వారా రూ.50 కోట్లు సహకార రుణాలను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు డిసిఒ ప్రవీణ, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. శుక్రవారం మండల కేంద్రమైన పద్మనాభంలో జిల్లా కేంద్ర సహకారబ్యాంకు బ్రాంచ్‌ను ఎమ్మెల్యే గంటా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆయా పిఎసిఎస్‌ల ద్వారా రైతులకు పంటరుణాలతోపాటు వ్యక్తిగత రుణాలు, బంగారు ఆభరణాల తాకట్టుపై రుణాలు, మహిళలకు రుణాలను ఇస్తారన్నారు. ఆరు పిఎసిఎస్‌ల పరిధిలోని 7500మంది సభ్యులు ఇప్పటివరకు రూ.27 కోట్లు రుణాలను పొందారని, ఈ ఆర్థికసంవత్సరం చివరినాటికి రూ.50 కోట్లకు పెంచడమే లక్ష్యమన్నారు. పెరుగుతున్న జనాభా, వినియోగదారుల అవసరాలను బట్టి డిసిసిబి కొత్త బ్రాంచిలను ఏర్పాటుచేస్తామని, దీనికి సంబంధించి ప్రతిపాదనలు చేయాలన్నారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ మయూర్ అశోక్, మేనేజర్ బి.వెంకటఅప్పారావు, సిఇఒ డివిఎస్ వర్మ, ఎంపిపి రాంబాబు, తహశీల్దార్ ఆనందరావు, ఎంపిడిఒ ఎం విజయ్‌కుమార్, టిడిపి మండల అధ్యక్షులు కె.రమణ, మాజీ జెడ్‌పిటిసి కె.దామోదరరావు, టిడిపి మాజీ అధ్యక్షులు కె.నగేష్ కుమార్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె. లీలావతి పాల్గొన్నారు.

నిలిచిన టెండర్లు పూర్తి చేయాలి

ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : నిలిచిపోయిన టెండర్లు వెంటనే పిలిచి పనులు ప్రారంభించాలని ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉక్కు పరిపాలనా భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్, సిఐటియు అధ్యక్షులు జి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ మాట్లాడుతూ, నాణ్యతా పరిశీలన, ఎస్‌టిఇడి, సిఇడి, సిఎంఎస్ వంటి పలు విభాగాల్లో సకాలంలో టెండర్లు పూర్తికాకపోవడంతో సుమారు ఐదు వందల మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. దీనివల్ల కార్మికులకే కాకుండా కంపెనీకి కూడా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. ఉక్కు యాజమాన్యం కావాలనే నెలల తరబడి టెండర్ల ప్రక్రియ కాలయాపన చేస్తోందని విమర్శించారు.కార్యక్రమంలో నాయకులు వంశీ, బొద్దు రాజేష్, వివి రమణ, రామిరెడ్డి, ధనలక్ష్మి, అవతారం, తాతారావు, సంజీవరెడ్డి, ఆడారి అప్పారావు, సిహెచ్ రాముడు, శశిభూషణ్, కార్మికులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదవశాత్తు బావిలో పడిన మానసిక రోగి

- నీరు లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం

ప్రజాశక్తి- మాధవధార : జివిఎంసి 50వ వార్డు, మాధవధార 48వ నెంబర్ బస్‌స్టాప్ సమీపంలో చిట్టినేని చైతన్య అనే మానసిక రోగి శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడు. బావిలో నీరు లేకపోవడంతో ప్రాణాలతో బయటపడ్డాడు. ఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలివి. చైతన్య తన తల్లిదండ్రులు బసవయ్య, తల్లి పార్వతీదేవితో కలిసి నివాసముంటున్నాడు. చైతన్యతోపాటు అతని తండ్రి బసవయ్యకూడా మానసిక రుగ్మతతో బాధపడుతుండగా,వారిని కనిపెట్టుకుని పార్వతీదేవి ఉంటోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం చైతన్య బావిలోపడిపోగా, అతని తల్లి పార్వతి 100నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించింది. తక్షణం స్పందించిన కంచరపాలెం పోలీసులు, అగ్నిమాపక సిబ్బందితోపాటుగా 108 సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, బావిలో పడ్డ చైతన్య బయటకు తీశారు. ప్రథమ చికిత్స అందించారు.వివరాలు నమోదు చేసుకున్నారు. కాగా చైతన్య తమ్ముడు విదేశాల్లో ఉంటూ ఉద్యోగం చేసుకుంటున్నాడు.

డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో నలుగురికి జైలు

- 12మందికి రూ.వెయ్యి చొప్పన జరిమానా

ప్రజాశక్తి -మధురవాడ : డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన నలుగురికి మూడేసి రోజుల సాధారణ జైలుశిక్షతోపాటు రూ.50 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారని పిఎం.పాలెం ట్రాఫిక్ ఎస్ఐ జి.ప్రసాద్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ పట్టుబడిన 16 మందిని రెండవ అదనపు స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, విచారించిన న్యాయమూర్తి నలుగురు నిందితులకు జైలుశిక్ష విధించారన్నారు. మిగిలిన 12మందికి రూ.వెయ్యి చొప్పన జరిమానా విధించారన్నారు. మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ పట్టుబడినా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా కేసులు తప్పవని ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు.

181 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-గొలుగొండ:ఏజెన్సీ ప్రాంతం నుండి మైదాన ప్రాంతానికి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 181 కేజీల గంజాయిని పట్టుకున్నామని కృష్ణదేవిపేట ఇన్‌చార్జ్ ఎస్సై సీహెచ్.భీమరాజు తెలిపారు. శుక్రవారం కృష్ణదేవిపేట అల్లూరి పార్కు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఈ గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయితో పాటు కొయ్యూరు మండలం శరమండ గ్రామానికి చెందిన గెమ్మెలి రవి, గెమ్మెలి కిరణ్, జికేవీధి మండలం కొండపల్లి గ్రామంకు చెందిన తంబేలి మల్లేష్, చింతపల్లి మండలం వట్టిబూసుల గ్రామం పాంగి శాలను అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నాలుగు సెల్ ఫోన్లు, ఆటోను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించండి

ప్రజాశక్తి -సీతమ్మధార: దుర్గా నవరాత్రుల ఉత్సవాల్లో నిర్వాహక కమిటీలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎసిపి కె.లక్ష్మణమూర్తి సూచించారు. శుక్రవారం సింధూర ఫంక్షన్ హాల్‌లో దుర్గా నవరాత్రి ఉత్సవ కమిటీ ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడుతూ, సౌండ్‌సిస్టం, బాణసంచా వాడకం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై సూచనలు చేశారు. సమావేశంలో నాలుగో పట్టణ సిఐ ఎస్.విజయకుమార్, ఎస్ఐ వెంకటరావు పాల్గొన్నారు.

కోలాటం పోటీలకు ఆహ్వానం

ప్రజాశక్తి -భీమునిపట్నం : దసరా సందర్భంగా గంటా నారాయణమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో కోలాటం పోటీలు నిర్వహించనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో కోలాటం కళాకారులతో సీనియర్, జూనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ 50,116, రెండో బహుమతిగా రూ 25,116లు, మూడో బహుమతిగా రూ15,116లు ఈనెల 12న విజయదశమి రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గంటా శ్రీనివాసరావు అందజేస్తారన్నారు. ఆసక్తి గల వారు తహశీల్దార్, మండల పరిసత్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు

పాపయ్యదొర విగ్రహావిష్కరణ

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని రెడ్డిపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో పారశాల స్థలదాత స్వాతంత్ర్య సమరయోధుడు కసిరెడ్డి పాపయ్య దొర. విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. పాపయ్య దొర కుమారుడు మాజీ జెడ్‌పిటిసికె. దామోదరరావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే గంటా, అనంత పద్మనాభస్వామి కొండపైకి ఘాట్‌రోడ్‌లో వెళ్లి పరిశీలించారు.

సమస్యలపై లోకేష్‌కు వినతి

లోకేష్‌ను కలిసిన రాజబాబు

ప్రజాశక్తి- ఆనందపురం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అతని నివాసంలో భీమిలి టిడిపి ఇన్‌ఛార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు సమస్యలను లోకేష్ దృష్టికి తేగా, ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని రాజబాబు తెలిపారు.

పవన్‌కల్యాణ్ తీరు మారిందా..?

ప్రజాశక్తి- మాధవధార : అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీరు మారిందని రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, ఒబిసి విభాగం చైర్మన్ మూల వెంకటరావు ఆరోపించారు. ఎన్నికలకు ముందు సెక్యులర్ పార్టీగా ఉన్న జనసేన, ఇపుడు అజెండా మార్చుకున్నట్లు కనిపిస్తోందన్నారు. అచ్యుతాపురం ఫార్మా ప్రమాదం, బుడమేరు వరద ముప్పు వంటి కీలక సమయంలో శాంతిభద్రతల సమస్య అంటూ క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లని పవన్‌కల్యాణ్, ఇపుడు తిరుపతి లడ్డూ వ్యవహారంలో రోజూ ఏదో ఒక కామెంట్ చేస్తూ నిత్యం వార్తల్లో నిలవడమే కాకుండా, వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. తెలుగు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని అధికారం అప్పగిస్తే, ఇపుడు వారి నమ్మకం కోల్పోయేలా పవన్‌కల్యాణ్ వ్యవహరించడం సరికాదని మూల వెంకటరావు అన్నారు.

విక్టరీ బైక్స్ దసరా ఆఫర్లు

విక్టరీ బైక్ షోరూం, ఇన్‌సెట్‌లో మేనేజింగ్ పార్టనర్ హరికృష్ణ

ప్రజాశక్తి-సీతమ్మధార : వినియోగదారులకు ఆకర్షణీయమైన దసరా బంపర్ ఆఫర్లను ఈనెల ఒకటి నుంచి 15 వరకు అందజేస్తున్నట్లు విక్టరీ బైక్స్ మేనేజింగ్ పార్టనర్ సంగం హరికృష్ణ తెలిపారు. శుక్రవారం దొండపర్తిలోని సంస్థ కార్యాలయంలో ప్రజాశక్తితో మాట్లాడుతూ నాలుగేళ్లగా టూవీలర్స్ వినియోగదారులకు దసరా ఆఫర్స్ అందజేస్తున్నామని, అందులో భాగంగానే ఈ ఏడాది రూ.వెయ్యి నుంచి రూ.మూడు వేల వరకు క్యాష్‌బ్యాక్‌తోపాటు, ఉచిత ట్రాన్స్‌ఫర్, ఇన్సూరెన్స్, ఫుల్‌ట్యాంకు పెట్రోల్, ఫ్రీహెల్మెట్ వంటి దసరా ఆఫర్స్ అందజేస్తున్నామన్నారు. విక్టరీ బైక్స్‌కు విశాఖ నగరంలో ఐదు బ్రాంచ్‌లు ఉన్నాయని, అందులో స్పోర్ట్స్, మోడల్, మల్టీ బ్రాండ్స్ బైక్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. తమ బ్రాంచ్‌ల్లో వినియోగదారులకు ఫైనాన్స్ సదుపాయం ఉందన్నారు. అతితక్కువ సమయంలో కోరుకున్న బైక్‌ను వినియోగదారునికి అందిస్తున్నామని, వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు.

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు | 6న మానవహారాన్ని జయప్రదం చేయండి

మాట్లాడుతున్న స్టీల్ సిఐటియు నేత రామస్వామి

ప్రజాశక్తి - ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 6న గాజువాక నుంచి అగనంపూడి వరకు మానవహారం జయప్రదం చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం స్టీల్‌ప్లాంట్ సిఎంఎస్ వద్ద స్టీల్ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలతో వ్యవహరిస్తూ, కార్మికులకు రావలసిన హెచ్‌ఆర్‌ఎ, ఎలక్ట్రిక్ చార్జెస్ పెంపు తదితర ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌లో పూర్తిస్థాయి ఉత్పత్తి చేస్తామని ఒకపక్క చెబుతూనే, మరోవైపు కార్మిక హక్కులను కాలరాస్తూ, ఉద్యోగులను తొలగించడం యాజమాన్య నియంతృత్వ చర్యలకు నిదర్శనమన్నారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించాలన్న చిత్తశుద్ధి రాజకీయ నాయకులకు లేదనివిమర్శించారు.కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి 8న జరిగే సమావేశంలో కార్మికులు, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే నిర్ణయం వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు కె గంగాధర్, టివికె రాజు, నీలకంఠం, పుల్లారావు, వి ప్రసాద్, శంకరరావు, శ్రీనివాస్ రెడ్డి, వి మురళి, శశి రెడ్డి, శ్రీరామచంద్ర రావు, సిహెచ్ వెంకట్రావు, దేముడు నాయుడు పాల్గొన్నారు.

గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలన్న ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 6న ఆదివారం ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో అగనంపూడి నుంచి గాజువాక వరకు భారీ మానవహారంలో పెద్దఎత్తున కార్మికులు, నిర్వాసితులు కుటుంబాలతో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాసితసంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ 32 మంది ప్రాణత్యాగంతో ఆంధ్రుల హక్కుగా ఆవిర్భవించిన విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు దీనిపై ఉక్కు పరిరక్షణ పోరాటకమిటీ ఆధ్వర్యంలో 1331రోజులుగా నిరంతర దీక్షలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలని, ఎనిమిది వేల మంది నిర్వాసిత ఆర్ కార్డుదారులకు ఉద్యోగం కల్పించాలని, ఒప్పంద కార్మికుల తొలగింపు, హెచ్‌ఆర్ఎ రద్దు నిర్ణయాలను నిలుపుదల చేయాలన్నారు. మానవహారంలో స్థానిక కార్పొరేటర్లు, ప్రజ ప్రతినిధులకు, నాయకులు పాల్గొనాలని ఆహ్వాన పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాసిత సంఘం నాయకులు పులి రమణా రెడ్డి, గొందేశి సత్యారావు, అనిపిద్ది మసేనురావు, ఎల్లేటి శ్రీనివాసరావు, దొమ్మేటి అప్పారావు, మార్టుపూడి పరదేశి, పిట్ట రెడ్డి, నందికి తాతారావు, ములకలపల్లి పెంటయ్య, నీలాపు సోమరెడ్డి, మొల్లి అప్పారావు పాల్గొని ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.

ఆహ్వానపత్రికలను ఆవిష్కరిస్తున్న నిర్వాసిత సంఘం నేతలు

పోర్టు ఆసుపత్రిని పిపిపికి ఇవ్వొద్దు

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న పద్మనాభరాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : పోర్టు ఆసుపత్రి నిర్మాణం, నిర్వహణను పిపిపి పద్ధతిలో చేపట్టాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యునైటెడ్‌పోర్టు అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వివిఎస్.పద్మనాభరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పోర్ట్ ఆసుపత్రి వద్ద దీక్ష శిబిరంలో మాట్లాడుతూ కైలాసపురంలో 80 పడకలతో నడుస్తున్న పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆస్పత్రిని రూ.222.43 కోట్లతో పిపిపి భాగస్వామ్యంతో 300 పడకల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చనున్నట్టు కేంద్ర పోర్టులు, షిప్పింగ్ శాఖా మంత్రి సర్బానంద సోనోవాల్ లోక్‌సభలో ప్రకటించారన్నారు. పోర్టు ఉద్యోగుల వైద్యం ఖర్చును తగ్గించడానికి ఈ ప్రతిపాదన చేశామన్న మంత్రి ప్రకటన బూటకమన్నారు. కేంద్రం నిర్ణయం 4000 మంది పోర్టు ఉద్యోగులు, అధికారులు, కార్మికులు, వారి కుటుంబాలతోపాటు 13వేల మంది పెన్షనర్లకు ప్రభుత్వ వైద్యాన్ని పూర్తిగా దూరం చేయడమేనని మండిపడ్డారు. పిపిపి విధానంలో గంగవరం పోర్టు, వైజాగ్ పోర్టుల్లో బెర్త్‌లను వేదాంత, అదాని, ఎస్సార్ వంటి ప్రైవేటు సంస్థలకు కేటాయించగా, పోర్టుల్లో పిపిపి, బిఒటి విఫలమైందన్నారు. గతంలో కాగ్ నివేదిక ఇచ్చిందని, అంతేకాక దీని వల్లపోర్టులకు నష్టం వాటిల్లినట్లు పేర్కొందని గుర్తు చేశారు. పబ్లిక్ ఆస్తులను ప్రైవేటుకు గంపగుత్తగా ధారదత్తం చేయడమే కేంద్ర ప్రభుత్వం పిపిపి విధాన లక్ష్యమని మండిపడ్డారు. పోర్టు గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రిని ప్రైవేటుపరం చేసే వైద్యసేవల్లో జవాబుదారీతనం ఉండదన్నారు. ఈ నేపథ్యంలో పోర్టు ఆసుపత్రినిపోర్ట్ యాజమాన్యమే పోర్టు సొంత నిధులతో నిర్వహించాలన్నారు. అవసరమైన వైద్యనిపుణులను నియమించి, మందులను అందుబాటులో ఉంచి వైద్యసేవలను మెరుగురచాలని డిమాండ్ చేశారు. కేంద్రం తన నిర్ణయంపై వెనక్కు తగ్గకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బి.జగన్, కె.సత్యనారాయణ, జె.సత్యనారాయణ, నర్సింగరావు, ఈశ్వరరావు, శంకరరావు, రాఘవులు. యునైటెడ్ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, విడిఎల్‌బి డాక్ వర్కర్స్ యూనియన్, సిఐటియు అధ్యక్షుడు జె.సత్యనారాయణ పాల్గొన్నారు.

అమర్‌నాథ్‌కు పలువురి అభినందన

అమర్‌కు అభినందనలు తెలుపుతున్న ఎంపిపి వాసురాజు

ప్రజాశక్తి -గాజువాక : వైసిపి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్‌ను శుక్రవారం ఏపి హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మి, పలువురు వైసిపి నేతలు మింధిలోని అతని స్వగృహంలో కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమర్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేద్దామన్నారు. కార్యక్రమంలో వైసిపి నేతలు అండిబోయిన అప్పారావు, వెంపాడ అప్పారావు, వనం నాగేశ్వరరావు, దల్లి పైడికొండ, తోకాడ అప్పారావు, పాల అప్పలరెడ్డి, బత్తిన రాము వానపల్లి సన్యాసిరావు, మైది తాతారావు, బిజి.రెడ్డి పాల్గొన్నారు

భీమునిపట్నం : వైసిపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను శుక్రవారం పలువురు పార్టీ మండల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు అమర్‌ను కలిసిన వారిలో ఎంపిపి డివిఎస్ఎస్ఎన్ రాజు (వాసురాజు), పార్టీ మండల అధ్యక్షులు గాడు శ్రీను, తాటితూరు, టి నగరపాలెం, దాకమర్రి, మజ్జిపేట సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు దుంపల నాగ మణి, పొట్నూరు ఛాయా గౌతమి, చెల్లూరి నగేష్‌బాబు, మజ్జి సూరి నాయుడు,పల్లా నీలిమ, సన్యాసిరావు, చంద్రశేఖర్ ఉన్నారు

ఫార్మకాలజీలో మార్పులకు సిద్ధంగా ఉండాలి

జిమ్‌సర్‌లో ఫార్మకాలజిస్టుల జాతీయ సమావేశాలలో నిపుణులు

జాతీయ సమావేశాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వేదికగా ఏపి ఫార్మకాలజిస్ట్స్ సొసైటీ నిర్వహిస్తున్న ఫార్మకాలజిస్టుల జాతీయ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ ఫార్మకాలజీ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు ఫార్మసిస్టులు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.శంకర్, జిమ్‌సర్ ఫార్మకాలజీ విభాగం అధిపతి డాక్టర్ మాధవులు, ఏపి ఫార్మకాలజిస్ట్స్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ మీణాకుమారి జిమ్‌సర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వసంత కుమార్ మాట్లాడారు. ఔషధ రంగంలో కృత్రిమ మేధ ప్రయోజనాలు, మెడికల్ ఫార్మకాలజీ ఒకే ఔషధాన్ని వివిధ రుగ్మతలకు వినియోగించడంలో లాభ నష్టాలు, దేశ వైద్య విద్యారంగంలో కృత్రిమ మేధ అవసరాన్ని సమావేశాల్లో నిపుణులు చర్చించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 400 వందలకు పైగా ప్రతినిధులు హాజరుకాగా, 100కు పైగా పరిశోధన పత్రాలను సమర్పించారు. వివిధ కళాశాలల డాక్టర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలుగు ఎపిఎంగా ఆదినారాయణ

ఆదినారాయణ

ప్రజాశక్తి -ఆనందపురం : వెలుగు ఎపిఎంగా ఎస్.ఆది నారాయణ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. డిఆర్‌డిఎ నుంచి ఆనందపురం ఎపిఎంగా బదిలీపై వచ్చి విధుల్లో చేరారు. కాగా ఇక్కడ ఎపిఎంగా పనిచేసిన నాగభూషణం భీమిలి బదిలీ అయ్యారు, కొత్త ఎపిఎం ఆదినారాయణకు వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు అభినందనలు తెలిపారు.

వృత్తి విద్య ద్వారా ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి- ఆనందపురం: వృత్తి విద్య ద్వారా ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉంటాయని స్థానిక జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో యువశక్తి సహకారంతో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ విద్యార్థులకు బ్యూటీ అండ్ వెల్నెస్ ఉపాధ్యాయురాలు అమ్మాజీ ఇంటర్న్‌షిప్ నిర్వహించారు

స్వర్ణాంధ్ర -2047 ప్రణాళిక తయారీలో

ప్రజల భాగస్వామ్యం ఉండాలి

రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి- అనకాపల్లి

స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిక తయారీలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలని రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్‌పై అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ద్వారానే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం వీలవుతుందన్నారు. అనకాపల్లి జిల్లాలో అభివృద్ధికి ఎక్కువ అవకాశమున్న పరిశ్రమలు, పర్యాటకం, వ్యవసాయం రంగాలపై లోతుగా ఆలోచించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సౌకర్యాలను అందించే విధంగా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ కార్యాచరణ ప్రణాళిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకారంతో తయారు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సూచనలు సలహాలు తీసుకోవడానికి క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం జరిగిందని, క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి సూచనలు సలహాలు పొందుపరచాలని సూచించారు. జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ కొరకు అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు 50వేల మంది జిల్లా ప్రజలు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలను పొందుపరిచారని తెలిపారు. జిల్లా ప్రణాళికా అధికారి రామారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ రంగాలలో జిల్లా ప్రగతిని, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి దయానిధి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రామారావు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, చిత్రంలో కలెక్టర్ విజయ కృష్ణన్, జెసి, వివిధ శాఖల అధికారులు

నేడు అక్కినేని శత జయంతి ముగింపు ఉత్సవాలు

- నటుడు మురళీమోహన్‌కు పురస్కారం అందజేత

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కిన్నెర ఆర్ట్ థియేటర్స్ (హైదరాబాద్) ఆధ్వర్యంలో విశాఖలోని కళాభారతిలో శనివారం సాయంత్రం నుంచి అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ముగింపు ఉత్సవాలు జరుగనున్నాయని, ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్‌కు అక్కినేని స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నామని ప్రముఖ రచయిత, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు తెలిపారు. శుక్రవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కార్యక్రమం వివరాలను వెల్లడించారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ను 47 ఏళ్ల క్రితం ప్రారంభించారని, సంస్థ అధినేత మద్దాళి రఘురాం అన్ని ప్రాంతాల్లో కళా రంగాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం అభినందనీయమని అన్నారు. కళాభారతిలో శనివారం సాయంత్రం జరిగే కార్యక్రమానికి మాజీ ఎంపీ జీవిఎల్.నరసింహారావు అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, గౌరవ అతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఆత్మీయ అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం పాల్గొననున్నట్లు తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు నటించిన సినిమాల పాటలను గాయకులు రాజేంద్రప్రసాద్ తన ఆర్కెస్ట్రాతో వినిపించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ మద్దాళి రఘురాం, ప్రముఖ సాహితీవేత్త వోలేటి పార్వతీశం, న్యూ రోషన్ లాల్ ఆర్కెస్ట్రా గాయకుడు రాజేంద్ర ప్రసాద్, ప్రముఖ సినీ జర్నలిస్ట్ ఎస్వి.రామారావు, ఎంవిఆర్.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి -అనకాపల్లి : సైబర్ క్రైమ్స్ వల్ల జరిగే అనర్థాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్థానిక హిమ శేఖర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు శుక్రవారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు సోషల్ మీడియా సెల్ ఇన్‌స్పెక్టర్ వినోద్ బాబు, ఐటీ కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, అనకాపల్లి టౌన్ ఇన్‌స్పెక్టర్ టివి.విజయ కుమార్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ దాడులు, ఆన్‌లైన్‌లో వివిధ రకాల మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. డెబిట్, క్రెడిట్ కార్డు వివరాలు చోరీ, పిన్ నంబరు కొట్టేసి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బు కాజేయటం, సిమ్ స్వాప్ చేసి మన ఫోన్‌కు అందాల్సిన మెసేజ్‌లను మళ్లించి, డబ్బు లాగడం వంటి మోసాలు జరుతున్నాయని పేర్కొన్నారు. తాజాగా 'డిజిటల్ అరెస్ట్' వంటి కొత్త నేరాలూ వెలుగులోకి వస్తున్నాయన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే.. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేసి తాము పోలీసులమనో, దర్యాప్తు అధికారులమనో నమ్మించి బ్యాంకు ఖాతా, సిమ్ కార్డు, ఆధార్ కార్డు వంటివి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు వినియోగించుకున్నారని బెదిరిస్తారని తెలిపారు. విచారణ పూర్తయ్యేంతవరకూ అక్కడి నుంచి కదలటానికి వీల్లేదని కట్టడి చేస్తారని, డబ్బులు చెల్లిస్తే వదిలేస్తామని చెబుతారని, వారి ఖాతాలోకి డబ్బులు జమయ్యాక విడిచిపెడతారని పేర్కొన్నారు. ఇలా మనిషిని ఎక్కడికీ వెళ్లనీయకుండా ఒకరకంగా అరెస్ట్ చేసినట్టుగా నిర్బంధించటమే 'డిజిటల్ అరెస్ట్' అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్ గాని, జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఐటి కోర్ వింగ్ గాని గోల్డెన్ అవర్‌లో వచ్చిన లేదా 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చుని, లేదా http//www.cybercrime.gov.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.

బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ సరిగా లేక ఇబ్బందులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల గ్రామంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్ నుండి సిగ్నల్ సరిగ్గా రాకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని జనసేన మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తినాయుడు అన్నారు. గ్రామంలో బిఎస్ఎన్ఎల్ వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను గ్రామస్తులు శుక్రవారం రామ్మూర్తినాయుడుకు తెలియజేశారు. ఈ విషయంపై ఆయన వెంటనే స్పందించి విశాఖపట్నం బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి వెళ్లి జనరల్ మేనేజర్ పాల్ విలియమ్స్, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావుని కలిసి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సమస్య పరిష్కారం అవుతుందని, లేనిపక్షంలో ఉన్నతాధికారి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

నేటి నుండి బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి-అచ్యుతాపురం : జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం మండలంలోని నునపర్తి గ్రామంలో విశాఖ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, శ్రీరామ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నిర్వహణలో శనివారం చేపట్టనున్నారు. శని, ఆది, సోమవారాల్లో మూడు రోజులపాటు 9వ ఆంధ్ర రాష్ట్ర జూనియర్ అండర్ 19 బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులు అనంతరం ఇక్కడ ఆడిన క్రీడాకారుల నుంచి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. మూడు రోజులపాటు జరిగే పోటీల్లో 13 జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు.

డైట్‌లో 'స్వచ్ఛతా హీ సేవా'

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు ఇందులో పాల్గొన్నారు. 120 మంది వాలంటీర్లు కళాశాల పరిసరాల్లో, అనకాపల్లి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వ్యర్థాలను సేకరించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కె.మోహన్ రావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పీలా గోవిందకు ఎమ్మెల్యేల సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : విజయవాడలో ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణను పలువురు ఎమ్మెల్యేలు సత్కరించారు. కార్యక్రమానికి హాజరైన అనకాపల్లి, మాడుగుల శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, బండారు సత్యనారాయణమూర్తి పీలా గోవింద సత్యనారాయణను శాలువతో సత్కరించి అభినందలు తెలిపారు. కార్యక్రమంలో తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి బాబి, ఆడారి గోవిందరావు, సత్య అప్పారావు, న్యాయవాది కొత్తపల్లి జయరాజ్, రమణ బాబు, చదరం కాశి తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో పూజలు

రాష్ట్ర ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం విజయవాడలో శ్రీకనకదుర్గ అమ్మవారిని పల్లా శ్రీనివాసరావుతో కలిసి దర్శించుకున్నారు.

సుగర్ ఫ్యాక్టరీ పూర్వ వైభవానికి కృషి

బాధిత రైతులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం సుగర్ ఫ్యాక్టరీ పూర్వ వైభవానికి అన్ని విధాల కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. ఫ్యాక్టరీలో సభ్య రైతులుగా ఉండి మరణం పొందిన వారికి ఫ్యాక్టరీ అందించే రూ.30 వేలు చెక్కులను శుక్రవారం ఫ్యాక్టరీ ఆవరణలో మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఫ్యాక్టరీకి రూ.130 కోట్లు అప్పు ఉందని, భవిష్యత్తులో ఫ్యాక్టరీని నడుపుకుంటూ అప్పులు తీర్చుకోవాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం ఆప్కాబ్ సంస్థ నుండి 12 శాతం వడ్డీకి అప్పును తీసుకోనున్నారని, వడ్డీ అధికం కావడంతో ప్రైవేట్ బ్యాంకుల నుండి ఆరు శాతం వడ్డీతో అప్పును తీసుకొస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి ఫ్యాక్టరీకి అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. ఫ్యాక్టరీకి అనుబంధ పరిశ్రమగా ఏమీ ఏర్పాటు చేయాలన్న దానిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరి సలహాల మేరకు ఏర్పాటు చేస్తామన్నారు. సుగర్స్ ఎమ్‌డి వి.సన్యాసినాయుడు మాట్లాడుతూ 2021 ఏడాది నుండి ఫ్యాక్టరీలో సభ్యులుగా ఉండి మరణించిన వారు 141 మందికి రూ.30 వేలు చొప్పున 40 లక్షలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇంకా సుమారు 400 మంది రైతులకు ఈ పరిహారం అందజేయవలసి ఉందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె భాస్కర్ రావు, ఎస్ రామునాయుడు, సిడిఓ కలిమి రామం తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా శ్రీను

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లా అగ్నిమాపక ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా జాజిమొగ్గల శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మర్రిపాలెం అగ్నిమాపక కేంద్రం అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ కెవిటి.ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో ఎన్నికల అధికారులుగా పి.వి.సత్యనారాయణ, డివిఎల్ నారాయణ, గణేష్ సప్తగిరి వ్యవహరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా కె.రమేష్ బాబు, కార్యదర్శిగా ఎం.తిరుమల ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా ఎన్.రామకృష్ణ, కోశాధికారిగా కదిరి ఎల్లాజీ, సలహాదారుగా ఎం.సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పిసిసి ఫిషర్‌మ్యాన్ సెల్ చైర్మన్‌గా వాసుపల్లి సంతోష్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పిసిసి ఫిషర్‌మ్యాన్ సెల్ ఛైర్మన్‌గా విశాఖ దక్షిణ నియోజకవర్గానికి చెందిన వాసుపల్లి సంతోష్ నియమితులయ్యారు. ఈ మేరకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.

ఆకట్టుకుంటున్న ఆహ్వాన నాటకోత్సవాలు

ప్రజాశక్తి- అనకాపల్లి : శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా శ్రీగౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో కర్రి రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కర్రి సన్యాసినాయుడు, శివ శాశ్వత ఆర్థిక సహకారంతో జరుగుతున్న ఈ ప్రదర్శనలో భాగంగా శుక్రవారం గుంటూరు అమృత లహరి థియేటర్ ఆర్ట్స్ వారి "నాన్న నేను వచ్చేస్తా" నాటిక, అనకాపల్లి శ్రీషిరిడి సాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ "మలి సంధ్య" నాటికలు ప్రదర్శించారు. మొదటగా ప్రదర్శించిన నాన్న నేను వచ్చేస్తా సంక్షిప్త కథ... 'ఈ సమాజంలో తల్లిదండ్రులు తమ చదువు నుంచి పెళ్లి వరకు పిల్లలు అడిగిందల్లా కాదనకుండా ఇస్తున్నారు. మితిమీరిన వాత్సల్యం, మమకారాలను పెంచుకొని వారికి ఇచ్చిన స్వేచ్ఛ ఫలితంగా పెళ్లయిన కొత్తలోనే భార్యాభర్తల మధ్య మనస్పర్థలు తలెత్తి సమస్యలు పరిష్కరించుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పెళ్లంటే సర్దుబాటు, సంసారం అంటే దిద్దుబాటు అనే సూత్రం విస్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెట్టినింటి నుంచి పుట్టింటికి నాన్న నేను వచ్చేస్తా ప్రయాణం చేస్తున్న సుధ లాంటి కోడలు, ఆమె భర్త శ్రీరామ్‌లకు తల్లిదండ్రులు రాఘవ, సావిత్రి మధ్య జరిగిన సంఘర్షణలకు దృశ్య మూలం' ఈ నాటిక.

రెండో ప్రదర్శనగా మలి సంధ్య నాటికలో 'జాతస్య మరణం ధ్రువం అనే చెప్పాడు శ్రీకృష్ణుడు. మరణం ప్రతి మనిషి జీవితంలో తప్పక జరిగేదైనా ఒకరు ముందు ఒకరు తర్వాత. ప్రతి ఒక్కరి జీవితంలో తొలి సంధ్య తొలకరి జల్లులా హాయిగా ఆనందంగా గడుస్తుంది. కానీ మలి సంధ్యలో ఎన్నో ఒడిదుడుకులు కష్టనష్టాలు వస్తాయి. వాటిని హాయిగా దాటి బతకాలి అంటే భార్య భర్తల మధ్య ఆర్థికంగా హార్థికంగా అరమరికలు లేకుండా పంచుకోవాలి. భర్త లేని జీవితం భార్యకు, భార్య లేని జీవితం భర్తకు నరకప్రాయం అవుతుంది. వారిలో ఎవరు ముందు వెళ్లిపోయిన మిగిలిన జీవితం ఇబ్బందులు లేకుండా హాయిగా ప్రశాంతంగా గడప గలగాలి. ఈ విషయంపై తన భర్తకు సంధ్య ఎలా తెలియజేస్తుంది తెలిపేదే ఈ నాటిక. ఈ రెండు నాటికలు ఎంతో ఆకట్టుకున్నాయి. పాత్రధారులు తమ తమ పాత్రల్లో ఒదిగిపోయి నటించారు. ఇటువంటి సందేశాలను ఇచ్చే ప్రదర్శనలు మరిన్ని రావాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

'నాన్న నేను వచ్చేస్తా' నాటికలోని ఒక సన్నివేశం

తహశీల్దారు లక్ష్మిని సత్కరిస్తున్న నాయకులు

తహశీల్దారుకు అభినందనలు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.లక్ష్మిని శుక్రవారం మండలంలోని గల పలు గ్రామాలకు చెందిన నాయకులు కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరుకొండ రవికుమార్, సాయం శేషు, దొండ నరేష్, గోన్నాబత్తుల శ్రీనివాస్, మరిసా సతీష్, నరేష్, గురుమూర్తి, సూరిబాబు, డి.శంకర్ పాల్గొన్నారు.

జల్ జీవన్ మిషన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-దేవరాపల్లి : జల్ జీవన్ మిషన్ పథకం కింద మండలంలోని కాశీపురం గ్రామంలో 20 వేల లీటర్ల వాటర్ ట్యాంక్‌కు, దానికి నీరు అందించే బోరు నిర్మాణ పనులను ఆ గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు వేసి నీటిని అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు ఆదిరెడ్డి సింహాచలంనాయుడు, ఆదిరెడ్డి అక్కు తాతా, టిడిపి మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి రెడ్డి సూర్యనారాయణ, వార్డు మెంబర్ ఆదిరెడ్డి దేవి, టీడీపీ కార్యకర్త బండారు శ్రీరామ్మూర్తి, గొప్ప సన్నిబాబు (రంగడు), ఆదిరెడ్డి అచ్చం నాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయ ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : వ్యవసాయ ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి రామచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సార్వత్రిక దూరవిద్య కేంద్రం ద్వారా ఎంతోమంది రైతులు, మహిళలు, యువత ఆసక్తి గల వారికి ఈ ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 2024 అక్టోబర్ నుంచి ప్రారంభం కానున్న ఈ కోర్సుల్లో చిరుధాన్యాలు, సేంద్రియ ఎరువులు, వర్మీ కంపోస్ట్, తేనెటీగల పెంపకం అంశాలపై 8 వారాలు ఈ కోర్సు ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు రూ.1500 చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఆన్లైన్ ద్వారా అందించే ఈ కోర్సుకు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయం వెబ్సైటు www.angrau.ac.in కుగాని, 8008788776, 8309626619 ఫోన్ నెంబర్లకు గాని సంప్రదించాలని కోరారు.

టిటిడిని జగన్ రాజకీయ పునరావాస కేంద్రంగా చేశారు

కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత 81 మందితో టిటిడి బోర్డు నియామకం జరిగిందని, హైకోర్టుకు వెళితే 52 మందిని సస్పెన్షన్ చేసిందని టిడిపి నాయకులు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు ఆరోపించారు. టిటిడిని జగన్ రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారన్నారు. శుక్రవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిటిడికి, భక్తులకు స్వామి వారిని దూరం చేశారని విమర్శించారు. న్యాయ స్థానాలన్నా, న్యాయమూర్తులన్నా తెలుగుదేశం పార్టీకి గౌరవం ఉందని, జగన్ వలే న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడం, సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేయడం, దాడులు చేయడం వంటివి తాము చేయబోమని అన్నారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ఏం వచ్చిందో కూడా తెలియకుండా అత్యంత సున్నితమైన అంశంపై జగన్మోహన్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తిరుమలలో జరిగిన కుట్రల్లో తప్పు చేసింది జగన్మోహన్ రెడ్డి అని, సిట్ దర్యాప్తులో దొరికిపోవడం ఖాయమని అన్నారు. చేసిన పాపాల్లో నుంచి బయటపడేందుకే కరుణాకర్ రెడ్డికి, తనకు బంధుత్వం లేదని చెబుతున్నారని, గతంలో అక్రమాస్తుల కేసులో సిబిఐ విచారణ సమయంలో కూడా గాలి జనార్దన్ రెడ్డి ఎవరో తనకు తెలియదని చేతులెత్తేశాడని ఎద్దేవా చేశారు.

మాట్లాడుతున్నకేంద్ర మాజీ మంత్రి అశోక్‌గజపతిరాజు

రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

ప్రజాశక్తి-చోడవరం

రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్నా ఇంకా అభివృద్ధి పనులు చేపట్టడానికి ఎందుకు వెనకడుగుతుందని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే రోడ్లు బాగు చేస్తామని పగల్బాలు పలికిన నాయకులకు, పూర్తిగా శిథిలమైన రోడ్లు కనపడలేదా అని ప్రశ్నించారు. బియన్ రోడ్డు పూర్తిగా పాడైపోవడంతో వర్షాలు కురుస్తున్నప్పుడు భారీ వాహనాల సైతం ఈ రోడ్డులో కూరుకుపోతున్నాయని తెలిపారు. ఈ రోడ్డుమీద ప్రయాణమంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకున్న ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. విజయరామరాజుపేట, వడ్డాది వద్ద రెండు బ్రిడ్జిలు కూలిపోయాయని, వాటి నిర్మాణం చేపట్టకపోవడం వల్ల వర్షాలు కురిసినప్పుడు నాలుగు నియోజకవర్గాలకు సమన్వయంగా ఉన్న బ్రిడ్జిలుపై రవాణా లేకపోవడంతో పలు ఇబ్బందులు గురువుతున్నారని తెలిపారు. చోడవరం చక్కెర ఫ్యాక్టరీలో దసరాకు ముందే అన్ని బకాయిలు రైతులు, కార్మికులకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడవకు సత్యారావు, బొడ్డేటి సూర్యనారాయణ, సూరిశెట్టి నాగ గోవిందు, వేంపల్లి ఆనంద్ ఈశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, ఒరిగంటి నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్పాట్ అడ్మిషన్లు శనివారం నుండి జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. బిఎ ఎకనామిక్స్ హానర్స్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ హానర్స్, బీఎస్సీ కెమిస్ట్రీ హానర్స్, బీఎస్సీ జువాలజీ హానర్స్ తదితర గ్రూపులలో ఖాళీలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రవేశం పొందగోరు విద్యార్థులు వారి యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలను తీసుకొని, ఫీజు చెల్లించడానికి సిద్ధపడి రావాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్ర-2047" సందర్భంగా యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీలలో తమ కళాశాల విద్యార్థులు గ్రూప్ డిస్కషన్‌లో మొదటి స్థానం సాధించినట్లు చెప్పారు. మొదటి స్థానం పొందిన విద్యార్థులు కృపా చందు, గాయత్రి, ధనలక్ష్మి కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటోలు అందుకున్నారు. విజేతలను ప్రిన్సిపల్, అధ్యాపక బృందం శుక్రవారం అభినందించారు. కార్యక్రమంలో పిడి మూర్తి, రామలక్ష్మి, డాక్టర్ ఏ కృష్ణారావు, డాక్టర్ మల్లిబాబు, డి మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, డాక్టర్ రత్న భారతి ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

తాతయ్యబాబును సత్కరిస్తున్న విశ్వబ్రాహ్మణుల సంఘం నేతలు

తాతయ్యబాబుకు విశ్వ బ్రాహ్మణుల సంఘం సత్కారం

ప్రజాశక్తి-వడ్డాది : రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన బత్తుల తాతయ్యబాబుకు బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట విశ్వబ్రాహ్మణులు సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు సంఘం సభ్యులు శుక్రవారం తాతయ్యబాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యత ద్వారా ప్రజలందరికీ న్యాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కడియం శ్రీనివాస్, అలమంద ప్రశాంత్ ప్రసాద్, నక్క శ్రీను ఆచారి, నక్క గణేష్, అలమండా శ్రీనుబాబు, దవరసింగ్ రాజు, శ్రీను, దొండ శ్రీను, సాయం శేషు, యల్లపు జగ్గారావు, దొండ వెంకట రమణ పాల్గొన్నారు.

'ప్రేరణ ఉత్సవ్'కు వైష్ణవి ఎంపిక

ప్రజాశక్తి - యలమంచిలి : యలమంచిలి బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వైష్ణవి గుజరాత్‌లో జరుగుతున్న 'ప్రేరణ ఉత్సవ్'కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి.వి.హిమబిందు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నవోదయ నిర్వహించిన 'ప్రేరణ ఉత్సవ్'లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించడం మూలంగా ఈ అవకాశం తక్కిందని వారు పేర్కొన్నారు. గుజరాత్‌లో జరిగే ఉత్సవ్‌కు గైడ్ ఎ సునీతతో కలిసి విద్యార్థిని వైష్ణవి హాజరవుతున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంకిత భావంతో పని చేస్తే ప్రజల మన్ననలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పని చేసేవారికి ప్రజల మన్ననలు ఎల్లప్పుడూ ఉంటాయని కొత్తపెంట సర్పంచ్ రొంగలి వెంకటరావు (నీలము) అన్నారు. మండలంలోని కొత్తపెంట పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ బదిలీ అయిన ప్రకాష్‌ను శుక్రవారం సర్పంచ్‌తో పాటు సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు శాలువుతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందించిన ప్రకాష్ పలువురు ఉద్యోగులకు స్ఫూర్తిదాయకమన్నారు.

ప్రకాష్‌ను సత్కరిస్తున్న సర్పంచ్ వెంకటరావు తదితరులు

వారపు సంతకు దసరా కళ

- కొనుగోలుదారులు, అమ్మకందారులతో కిక్కిరిసిన సంత
- నాటు కోళ్లు, మేకలు, గొర్రెపోతులకు డిమాండ్

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అచ్యుతాపురంలో శుక్రవారం జరిగిన వారపు సంతలో దసరా కళ ఉట్టిపడింది. దసరా పండగ సమీపిస్తుండడంతో నాటు కోళ్లు, మేకలు, గొర్రెపోతులకు మంచి డిమాండ్ ఏర్పడింది. శుక్రవారం నాటి సంతలో అరకోటి రూపాయలకు పైగా వ్యాపారం లావాదేవీలు జరిగినట్లు తెలుస్తోంది. విక్రయదారులు, కొనుగోలుదారులతో అచ్యుతాపురం సంత కిక్కిరిసింది. సంతకొచ్చిన అధిక శాతం మందిలో చేతిలో నాటుకోడి లేక గొర్రెపోతు, మేక కనిపించాయి. ఎక్కువమంది కొనుగోలుదారులు రావడంతో నాటు కోళ్లు తెచ్చిన రైతులకు దసరా పండుగ డబ్బుల రూపంలో ముందుగానే కనిపించింది. సంతలో తమ కోళ్లు, మేకలు, గొర్రెలను అమ్మిన రైతులు ఆనందంతో ఇంటికి వెళ్లారు. ఈ నెల 12న దసరా పండుగ జరుగుతుండడంతో జిల్లా నలుమూలలకు చెందిన కార్మికులు, వ్యాపారులు, వాహదారులు అచ్యుతాపురం సంతకు తరలివచ్చారు. కోళ్ల పెంపకం దారులు, గొర్రెలు మేకలు పెంపకం దారులు సంతకు అత్యధిక సంఖ్యలో వాటిని అమ్మకానికి తీసుకువచ్చారు. నాటుకోడి వెయ్యి రూపాయల నుంచి 5000 రూపాయల వరకు సైజును బట్టి ధర పలికింది. గొర్రెపోతులు రూ.10,000 నుంచి రూ.30 వేలు వరకు అమ్ముడయ్యాయి. కొనుగోలు చేసిన మేకలు, గొర్రెలు, నాటు కోళ్లను ప్రత్యేకమైన వాహనాలలో పట్టణాలకు తరలించారు.

పొట్టేళ్ల అమ్మకాలు సాగుతున్న దృశ్యం

సంతకు పెద్ద మొత్తంలో వచ్చిన నాటుకోళ్లు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

-హోం మంత్రి అనిత
శ్రీ ప్రకాశ్‌లో ముగిసిన అంతర్రాష్ట్ర బాలికల కబడ్డీ, వాలీబాల్ పోటీలు

బహుమతులు ఇస్తున్న హో మంత్రి అనిత

ప్రజాశక్తి -నక్కపల్లి:పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న క్లస్టర్ -7 (ఆంధ్రా, తెలంగాణా) అంతరాష్ట్ర కబడ్డీ, వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీలు శుక్రవారం ముగిసాయి. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 100 కి పైగా స్కూల్స్ నుండి సుమారు 1200 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడాస్ఫూర్తిని చాటుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట హోం మంత్రి వంగలపూడి అనిత హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. గెలుపు ఓటములతో పనిలేదని, పాఠశాలల్లో విద్యార్థులు అందరూ సమానమేనని అన్నారు.పాఠశాలల్లో గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్ కోసం యాజమాన్యాలు అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా ఆడపిల్లల జోలికి వస్తే, తాట తీసేటట్లు ఆడపిల్లలు ఉండాలని ,తల్లిదండ్రులు ఆ విధంగా పెంచాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందన్నారు. పిల్లలు గంజాయి, డ్రగ్స్ విషయాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువు, క్రమశిక్షణ, ఆటలు, సంస్థాగత నైపుణ్యాలు నేర్పే విద్యాలయాలలో శ్రీ ప్రకాష్ ఒకటని ఆమె తెలిపారు.

గౌరవ అతిథి, రిటైర్డ్ జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎన్.సూర్యారావు మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలకు ఈ విద్యా సంస్థలు ఇస్తున్న ప్రాధాన్యతతోనే ఈ సంవత్సరం ఈ పాఠశాల నుండి సుమారు 100 కి పైగా విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికకావడం ఒక ఉదాహరణ అని అన్నారు. విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు.

విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థినులు మంచి శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం పొందడమే కాకుండా గెలుపు ఓటమిలపై ఆలోచనా దృక్పథం అలవడతాయన్నారు.శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు హోం మంత్రి వంగలపూడి అనిత ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేసారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్ , జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమం లో వివిధ పాఠశాలల విద్యార్థులు కోచ్‌లు పాల్గొన్నారు.

విజేతల జట్లు:

కబడ్డీ

అండర్ 14

ప్రథమ బహుమతి: శ్రీ ప్రకాష్ విద్యానికేతన్, పాయకరావుపేట అనకాపల్లి జిల్లా - ఆంధ్రప్రదేశ్

ద్వితీయ బహుమతి: న్యూ డైమెన్షన్ హైస్కూల్, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా - తెలంగాణా

అండర్ 17

ప్రథమ బహుమతి: హీల్ స్కూల్, నరసింగ పాలెం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

ద్వితీయ బహుమతి: ప్రభోదానంద ప్రశాంతి నికేతన్, కొండాపూర్, మేడ్చల్ జిల్లా తెలంగాణా

విజేతల జట్లు:

అండర్ 19

ప్రథమ బహుమతి: హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, ఖమ్మం, ఖమ్మం జిల్లా - తెలంగాణా

ద్వితీయ బహుమతి: ది హార్ట్ ఫుల్ లెర్నింగ్ సెంటర్, హైదరాబాద్ - తెలంగాణా

వాలీబాల్:

అండర్ 14

ప్రథమ బహుమతి: సంఘమిత్ర స్కూల్, నిజాంపేట్, కూకట్ పల్లి, మేడ్చల్ జిల్లా - తెలంగాణా

ద్వితీయ బహుమతి: డి ఏవి పబ్లిక్ స్కూల్, కూకట్ పల్లి, మేడ్చల్ జిల్లా - తెలంగాణా

అండర్ 17

ప్రథమ బహుమతి: నవనీత పబ్లిక్ స్కూల్, నెల్లూరు నెల్లూరు జిల్లా- ఆంధ్రప్రదేశ్

ద్వితీయ బహుమతి: మాంటిస్సోరి ఎలైట్ స్కూల్, అనంతపురం, అనంతపురం జిల్లా - ఆంధ్ర ప్రదేశ్

అండర్ 19

ప్రథమ బహుమతి: డి. ఎస్. పి పబ్లిక్ స్కూల్, నాచారం, మేడ్చల్ జిల్లా - తెలంగాణా

ద్వితీయ బహుమతి: అక్షర విద్యాలయ, నెల్లూరు, నెల్లూరు జిల్లా - ఆంధ్రప్రదేశ్

బోనాలు ఊరేగిస్తున్న భక్తులు

ఉపమాకలో వైభవంగా బోనాల పండగ

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలోని ఉపమాక గ్రామంలో శుక్రవారం దుర్గా భవాని పీఠం గురు భవానీ దవరసింగి రాంబాబు ఆధ్వర్యంలో బోనాలు పండుగ వైభవంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు, భవాని దీక్షాపరులు తరలివచ్చి బోనాల సంబరంలో పాల్గొన్నారు. అమ్మవారి ఘటాన్ని, చిత్రపటాన్ని, బోనాలను గ్రామంలో ఊరేగించారు. దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గ భవాని పీఠం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురు భవానీ కొప్పిశెట్టి సత్యనారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో ధ్వజారోహణం

నక్కపల్లి:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవములు సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజారోహణం నిర్వహించారు. అనంతరం శ్రీదేవి ,భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను పల్లకిలో తిరువీధి సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని ఉపమాక పంచాయతీ శివారు మన బాలవానిపాలెం గ్రామానికి చెందిన గొర్ల శేషుబాబు (50) నక్కపల్లి ఆర్టిసి కాంప్లెక్స్ జంక్షన్ వద్ద మోపెడ్ పై రోడ్డు దాటుతుండగా బొలెరో వ్యాను డీ కొనడంతో శేషుబాబు తీవ్రంగా గాయపడ్డాడు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు.

విచారణ చేపడుతున్న అధికారులు

మినీ గోకుల షెడ్లపై విచారణ

ప్రజాశక్తి -కోటవురట్ల:గత టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు చేపట్టిన మినీ గోకులం షెడ్ల నిర్మాణాలపై అందిన ఫిర్యాదుతో కోర్టు ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలలో నిర్మించిన వాటిపై ఉపాధి రిసోర్స్ పర్సన్స్ విచారణ నిర్వహిస్తున్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ తిరుమలరావు ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో రైతుల నుంచి సమగ్ర వివరాలు రాబడుతున్నారు. గతంలో ప్రధానంగా రైతులు చేసిన ఫిర్యాదు గ్రామాలను ఎంపిక చేసుకున్నట్లు తిరుమలరావు తెలిపారు. నిర్మాణాల్లో చేపట్టిన వారికి బిల్లులు సక్రమంగా అందాయా లేదా అన్న అంశంపై ప్రధానంగా విచారణ జరుగుతుందని తెలిపారు.సమగ్ర విచారణ అనంతరం ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి -కోటవురట్ల: గ్రామీణ ప్రాంత రైతులు పశువుల గర్భకోశ వ్యాధులపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని పశుగణాభివృద్ధి కార్యనిర్వహక అధికారి డాక్టర్ బెహరా ప్రసాదరావు సూచించారు. శుక్రవారం స్థానిక సర్పంచ్ జగదీష్ ఆధ్వర్యంలో పందూరు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్‌లో భాగంగా ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వాలు అందించే పలు పథకాలను సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ నరేష్ ఆధ్వర్యంలో పశువులకు శస్త్రచికిత్సలు, నట్టల నివారణ, జీవాలకు వ్యాక్సినేషన్, గాలికుంటు టీకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ప్రసాదరావు

హాజరైన నాయకులు, అధికారులు

పలుచోట్ల గ్రామ సభలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. గుండుపాల గ్రామంలో సర్పంచ్ జె.రాజు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర కుమార్ నిర్వహించారు. కొమిర గ్రామంలో సర్పంచ్ అల్లు రాజు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఎస్ అప్పారావు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవి వర్మ రమణ కరి నాయుడు తదితరులు పాల్గొన్నారు. గొలుగొండ గ్రామపంచాయతీలో సర్పంచ్ కసిపల్లి అప్పారావు అధ్యక్షతన గ్రామసభ జరిగింది.

అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

మాజీ ఎమ్మెల్యే గణేష్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్: తెలుగుదేశం నాయకులు నోటికి వచ్చినట్లు మాట్లాడవద్దని మీరు గౌరవిస్తే మేము గౌరవిస్తాం అని మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ హితవు పలికారు. శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మున్సిపాలిటీ సమావేశాల్లో తెలుగుదేశం నాయకులు అభివృద్ధి చేస్తే ఎందుకు ఓడిపోయారంటూ తమ్ముళ్ళి విమర్శిస్తున్నారని, మరి 2019లో మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు అభివృద్ధి చేసినప్పటికీ ఎందుకు ఓడిపోయారంటూ విమర్శించారు. గెలుపు ఓటములు సహజమని, ప్రజలు అవకాశం ఇచ్చినప్పుడు అభివృద్ధిపై దృష్టి పెట్టి నర్సీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.నర్సీపట్నంలో తాము నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలు, లైట్లు వంటి అభివృద్ధి పనులపై విమర్శించడం సరికాదన్నారు. మున్సిపాలిటీలో అయ్యన్నపాత్రుడు మంత్రిగా ఉండి చేసిన అభివృద్ధి గురించి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు తీసుకుంటే 19 కోట్ల ఐదు లక్షలు ఖర్చు చేసినట్లు సమాచారం ఉందని, తాను సాధారణ ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి కార్యక్రమాలకు 19 కోట్ల 60 లక్షలు ఖర్చు చేశానని తెలిపారు. నర్సీపట్నంలో బాక్సింగ్ ఛైర్మన్, కుంగుపూ వంటి క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని వారికి బాక్సింగ్ రింగ్ ఏర్పాటుకు కృషి చేసి 55 లక్షలు మంజూరు చేశామని టెండర్లు కూడా పిలవడం జరిగిందన్నారు. ఇప్పుడు ఆ బాక్సింగ్ రింగ్ ఏర్పాటు ఎక్కడా కనిపించలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతున్నప్పటికీ ఇప్పటికీ ఉచిత ఇసుక అందలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం భవన నిర్మాణ లబ్ధిదారులను దృష్టిలో పెట్టుకొని ఉచితంగా ఇసుక అందించాలన్నారు. కార్మికులు కూడా రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గబ్బాడ స్టాక్ పాయింట్ వద్ద వేల టన్నుల ఇసుక ఉందని కాలయాపన చేయకుండా ఇసుకను ప్రజలకు ఉచితంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, కోనేటి రామకృష్ణ, సిరసపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

వినతిపత్రం ఇస్తున్న రాంబాబు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని కొత్తఎల్లవరం పంచాయతీకి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ కొల్లి రాంబాబు కోరారు. శుక్రవారం నర్సీపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ ధీరజ్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, తమ పంచాయతీలో విద్యార్థులు, ప్రజలు రాకపోకలకు సరైన రవాణా సౌకర్యం లేదన్నారు. దీంతో అనేక ఇబ్బందులు పడు తున్నారని, బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

ప్రజాశక్తి -చీడికాడ:ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై బి సతీష్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాలు.. గురువారం రాత్రి మండలంలోని దిబ్బ పాలెం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని అందిన సమాచారం మేరకు సిబ్బంది తనిఖీలు చేశారన్నారు. ఇసుకతో సిద్ధంగా టిప్పర్‌ను స్టేషన్ కు తరలించారన్నారు. కేసు నమోదు చేసి భూగర్భ జలాల శాఖ అధికారులకు తెలియజేశామన్నారు.

ఉచిత ఇసుక అమలుకు సిపిఎం ధర్నాలు

-పలుచోట్ల ర్యాలీలు, మానవహారాలు

అచ్యుతాపురంలో వినతిపత్రం ఇస్తున్న నేతలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను సరఫరా చేసి భవన నిర్మాణ కార్మికులను, నిర్మాణ రంగాన్ని సంక్షోభం నుంచి బయటపడేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక విధానం అమలు చేయాలని, ఇసుక కొరతను నివారించాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిపిఎం విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిసి కాంప్లెక్స్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత తీవ్రంగా ఉందని, ప్రజలు కొందామంటే ఇసుక దొరకడం లేదని అన్నారు. ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. నిర్మాణాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయని, 50 వేల మంది కార్మికులకు ఉపాధి పోయి ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారని తెలిపారు. నిర్మాణ రంగం మీద ఆధారపడిన ఇతర వ్యాపారాలు దెబ్బతిన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో టన్ను ఇసుక ధర రూ.1070 ఉండేదని, నేడు అది రూ.2 వేల నుండి రూ.2300 అయిందని అన్నారు. రెండున్నర యూనిట్ల ఇసుక రూ.12 వేలు రూపాయలు ఉండేదని, నేడది రూ.22 వేల నుండి రూ.24 వేలు అయిందని తెలిపారు. ఒక సిమెంట్ బస్తా ధర రూ.370 రూపాయలు ఉంటే ఒక ఇసుక బస్తా ధర రూ. 300 నుంచి రూ.350 ఉందన్నారు. ఇసుక ధర పెరుగుదల తీవ్రతకు ఇది అద్దం పడుతోందన్నారు. వరదల వల్ల ఇసుక తీవ్రత నిలిచిపోయిందని ప్రభుత్వం చెబుతోందని, ఒడిశాలోనూ వరదలు వచ్చాయని, మరి అక్కడ నుంచి విశాఖకు ఇసుక ఎలా వస్తోందని ప్రశ్నించారు. స్థానిక గెడ్డలు, నదులలో ఇసుక వెలికితీత ఎందుకు నిలిపివేశారని అడిగారు. ఆన్లైన్లో ప్రజలు బుకింగ్ చేసుకోవచ్చని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఈ బుకింగ్ రాజకీయ అధికార అండతో ఇసుక మాఫియాకు అడ్డాగా మారిందన్నారు. జిల్లాలోని భీమిలి, అగనంపూడి ముడసర్లోవ స్టాక్ యార్డుల్లో ఇసుక లేదన్నారు. వైసిపి హయాంలోని ఇసుక మాఫియాను భూస్థాపితం చేసి.. ప్రజల ఇళ్ల వద్దకే ఇసుకను చేరుస్తామని హామీలు గుప్పించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు అయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' అని సభలు పెడుతోందని, ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత ఇసుక ఇవ్వకుండా, సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయకుండా ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. సభకు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి.గంగారావు, ఆర్కెఎస్వి.కుమార్, బి.ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు బి.రమణ, ఎం.సుబ్బారావు, పి.పైడిరాజు, ఎ.నరేంద్ర కుమార్, జి.అప్పలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.అనసూయ, శ్రీనివాసరావు, బి.వెంకటరావు, అప్పలరాజు, ఆదినారాయణ, నరసింగరావు, గోపాలకృష్ణ, మల్లేష్, రమణ, లక్ష్మణరావు, రామకృష్ణ, పెంటారావు, పోలారావు, ప్రకాష్, మహేష్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. టిడిపి కూటమి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఉచితంగా ఇసుక ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్.రాము మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో ఇసుక లభించక, ధరలు విచ్చలవిడిగా పెరిగిపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని ఆ ప్రభుత్వాన్ని గద్దె దించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజాన అప్పలనాయుడు, రమేష్, రాజు, వసంత, స్వామి వివేకానంద వికలాంగుల సంఘం నాయకులు మెరుగు నూకరాజు, సిపిఎం నాయకులు చేపల తాతయ్య, ఆర్.లక్ష్మి, కూండ్రపు సోమునాయుడు పాల్గొన్నారు.

విశాఖలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

రాంబిల్లి : ఉచిత ఇసుక కోసం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించి, తహశీల్దార్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జి దేవుడు నాయుడు మాట్లాడుతూ ఇసుక లేక నిర్మాణ పనులు నిలిచిపోవడంతో భవన నిర్మాణ కార్మిక కుటుంబాలు రాష్ట్రవ్యాప్తంగా 35 లక్షలు, అనకాపల్లి జిల్లాలో లక్షన్నర కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నారాయణరావు, రాము, నూకరాజు, గంగరాజు, కోదండరామ్, పవన్ కుమార్, భవన నిర్మాణ సంఘం నాయకులు రామకృష్ణ, నాగేంద్ర, మంగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో నిరసన చేపడుతున్న నేతలు

మునగపాక : మండలంలోని నాగవరం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులైనా నేటికీ ఉచిత ఇసుక హామీ అమలు కాలేదన్నారు. తక్షణమే ఉచిత ఇవ్వకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పాలిపిని అప్పారావు, కార్మికులు పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం పరమేశ్వర పార్క్, పట్టణంలోని సర్వ కామదాంబిక పార్కుల వద్ద భవన నిర్మాణ కార్మికులు శుక్రవారం సిపిఎం ఆధ్వర్యాన ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, మండల కమిటీ సభ్యులు పెంటకోట శ్రీనివాసరావు, బొప్పే ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అనకాపల్లిలో ఇసుక పాయింట్ లేదని, నక్కపల్లి నుంచి ఇసుకను తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.సత్యనారాయణ, కుండ బాబురావు, కె.లక్ష్మణరావు, ఎం.అప్పారావు, సూరిశెట్టి సత్తిబాబు, సేనాపతి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చీడికాడలో...

నర్సీపట్నం టౌన్: ఉచితంగా ఇసుక ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం భారీఎత్తున కార్మికులు నిరసన తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుండి ఐదురోడ్ల జంక్షన్, కృష్ణాబజార్ మీదుగా ర్యాలీ చేసి శ్రీ కన్య కూడలిలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఇసుక కొరతతో కార్మికులకు పనులు లేక రోడ్డున పడ్డారన్నారు. ఉచిత ఇసుక ఇవ్వకపోగా లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఇంతటి తీవ్ర మైన సమస్యతో బాధ పడుతుంటే ముఖ్యమంత్రి, చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లడ్డూ చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై గత ప్రభుత్వం తప్పిదాలే ఈ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు.

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లా డుతూ, గబ్బాడ ఇసుక రీచ్లో సుమారు 40వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలపై విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు అందాల్సిన పథకాలు అమలు కాలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన మెమో 1214 ను రద్దు చేసి, సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలన్నారు.గబ్బాడ రీచ్ నుండి ఇసుక తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సత్తిబాబు, శ్రీను, అప్పలనాయు, రామకృష్ణ, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, శివ పాల్గొన్నారు.

నక్కపల్లి:ఉచిత ఇసుక హామీని తక్షణమే అమలు చెయ్యాలని సిపిఎం మండల కార్యదర్శి మనబాల రాజేష్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. .ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఉచితంగా ఇసుక ఇస్తామని ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా చార్జీల పేరుతో అదనంగా చార్జీలు వసూలు చేస్తున్నారని, దీంతో గృహ నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనబాల శ్రీను, కొల్లి బుజ్జి, యలమంచిలి దుర్గాప్రసాద్, కొర్రా సంతోష్, పల్లా నగేష్, కొల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

చీడికాడ: ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని వరాహపురం గ్రామంలో ధర్నా చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ, పనులు లేక భవన నిర్మాణ కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు.భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై గతం ప్రభుత్వ చేసిన తప్పిదాలే ఈ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు రామరాజు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మునగపాకలో..

రాంబిల్లిలో..

నేషనల్ బాక్సింగ్ పోటీలకు మౌనిక ఎంపిక

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:ఆర్ఈసీ బాక్సింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా నిర్వహిస్తున్న సీనియర్ యూత్ నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్లో బొంతు మౌనిక 80కేజీల విభాగంలో పాల్గొంటుందని స్థానిక శాప్ కోచ్ అబ్బు తెలిపారు. హర్యానా లోని స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా స్టేడియం సెంటర్లో జరుగుతున్న పోటీల్లో పాల్గొంటుందని ఈనెల 6 నుండి 13 వరకు పోటీలు జరుగుతాయని ఆయన అన్నారు. మౌనిక గౌహతిలో జరిగిన నేషనల్ యూత్ 80 కేజీ ల కేటగిరిలో స్వర్ణ పతకం సాధించడంతో ఈ నేషనల్ టోర్నమెంట్కు అర్హత సాధించినట్లు శాప్ కోచ్ అబ్బు తెలిపారు. ఈ టోర్నమెంట్లో ఇంటర్నేషనల్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న సీనియర్ బాకర్లు పాల్గొంటారని ఇందులో ఏదైనా మెడల్ సాధిస్తే ఇండియన్ క్యాంపు కు అర్హత సాధించి ఇంటర్నేషనల్ లెవెల్కు అవకాశ లభిస్తుందన్నారు.

చెత్త పన్ను రద్దు ప్రజా పోరాట విజయం

-సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో చెత్త పన్ను వసూళ్ల రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల సిపిఎం విశాఖ జిల్లా కమిటీ హర్షం వ్యక్తపరిచింది. పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గు నాయుడు ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. చెత్త పన్ను రద్దు ప్రజల పోరాటానికి దక్కిన ఫలితమని పేర్కొన్నారు. కేంద్ర మోడీ ప్రభుత్వ పట్టణ సంస్కరణలలో భాగంగా గత వైసిపి ప్రభుత్వం ప్రజల మీద చెత్త పన్ను, విలువ ఆధారిత ఆస్తి పన్ను భారాలు వేసిందన్నారు. చెత్త పన్ను చట్ట విరుద్ధమని, దీనిని రద్దు చేయాలని సిపిఎం ప్రజలను సమీకరించి అనేక రూపాల్లో ఆందోళనా కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. చెత్త పన్ను చెల్లించవద్దని ప్రజలకు పిలుపునిచ్చిందని, ఆందోళనలకు, చెత్త పన్ను చెల్లింపు నిరాకరణకు ప్రజలు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం సచివాలయాల, మున్సిపల్ సిబ్బందిని, వాలంటీర్లను ఉపయోగించి ప్రజల నుంచి బలవంతంగా వసూళ్లకు పూనుకుందని, సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని బెదిరించిందని, మంచినీటి కనెక్షన్లు కత్తిరిస్తానందని గుర్తుచేశారు. కొన్ని ప్రాంతాల నుంచి చెత్త సేకరించకుండా నిలిపివేసిందన్నారు. మున్సిపల్ సిబ్బందికి లక్ష్యాలు పెట్టి, వసూలు చేయలేని వారిని సస్పెన్షన్లకు గురి చేసిందని తెలిపారు. ఈ అన్ని సందర్భాల్లోనూ సిపిఎం ప్రజలకు, కార్మికులకు అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వ దుర్మార్గాలను, నిర్బంధాలను ఎదుర్కొని పోరాడిందని, ఫలితంగా జిల్లాలో వేలాది మంది చెత్త పన్ను కట్టకుండా దృఢంగా నిలబడ్డారని, విజయం సాధించారని తెలిపారు. విలువ ఆధారిత ఆస్తి పన్ను వల్ల ప్రజల మీద పన్నుల భారం తీవ్రమైందని, దీనిని రద్దు చేయాలని పోరాడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే ఈ భారాలను రద్దు చేస్తామని ప్రకటించిందని, చెత్త పన్నును రద్దు చేస్తూ ముఖ్యమంత్రి ప్రకటన చేశారని, అందుకు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. విలువ ఆధారిత ఆస్తి పన్ను సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారంగా ఉందన్నారు. ప్రతి ఏటా 15 శాతం పెంపుదల ఉందన్నారు. ప్రభుత్వం భూమి విలువ పెంచిన ప్రతి సంవత్సరం మరలా ఆస్తి పన్ను పెరిగిపోతుందన్నారు. దీనివల్ల గృహ యజమానులు, అద్దె నివాసితులు కష్టాల్లో ఉన్నారన్నారు. విలువ ఆధారిత ఆస్తి పన్నును రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

లక్ష్య సాధనకు కృషి

ప్రజాశక్తి -తగరపువలస: ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దాని సాధనకు కృషి చేయాలని రైల్వే ఉన్నత పాఠశాల గణితం ఉపాధ్యాయులు సాయి విమల అన్నారు. శుక్రవారం చిట్టివలస జెడ్పి హైస్కూల్లో ఫ్రెండ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎన్ఎంఎంఎస్ శిక్షణ తరగతులను సందర్శించారు. గణితంలో మెళకువలను వివరించారు. నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు గంటాన మోహనరావు, ప్రధాన కార్యదర్శి రేఖ అప్పారావు పాల్గొన్నారు.